



# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 04-09-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 309 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఉద్దానం సమస్యపై ఏపీ ప్రభుత్వం

# కీలక నిర్ణయం

### 200 పడకల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి
### రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ ఏర్పాటు
### రూ. 50 కోట్లు మంజూరు
### ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి



అమరావతి : ఉద్ధానం సమస్యపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కిడ్నీ బాధితుల కోసం శ్రీకాకుళం జిల్లా పలాసలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆస్పత్రికి అనుసంధానంగా రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆస్పత్రి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్‌కు రూ.50 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. రీసెర్చ్ సెంటర్‌లో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో ప్రభుత్వం సిబ్బందిని నియమించనుంది. వైద్యుడు, సిబ్బందిని మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ప్రాతిపదికన 5 పోస్టులు, కాంట్రాక్ బేసిస్ కింద 98, సర్వీస్ ఔట్‌సోర్స్ కింద60 పోస్టులను మంజూరు తరువాయి 2లో..

## చంద్రయాన్-2
# కీలక దశ విజయవంతం

- ఆర్బిటర్ నుంచి విడిపోయిన ల్యాండర్
- ఈనెల 7న చంద్రుని ఉపరితలంపైకి



న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-2 ప్రయోగం కీలక దశకు చేరుకుంది. విక్రమ్ ల్యాండర్ ఆర్బిటర్ నుంచి విడిపోయే కార్యక్రమం విజయవంతమైంది. సోమవారం మధ్యాహ్నం 1:15 గంటలకు ఆర్బిటర్ నుంచి ల్యాండర్ విడిపోయింది. ఈ దృశ్యాలనంతా ఇస్రో శాస్త్రవేత్తలు ఆసక్తిరంగా తిలకించారు. ఈనెల 7న చంద్రుని ఉపరితలంపైకి విక్రమ్ ల్యాండర్ తరువాయి 2లో..

# పోలవరంపై 3 బృందాలు

- తక్షణమే రికార్డులు స్వాధీనం చేయాలి
- హెడ్‌వర్క్స్ కుడి, ఎడమ కాలువల ఎస్ఈలకు సూచన
- విజిలెన్స్ నివేదిక ఆధారంగా అక్రమార్కులపై కఠిన చర్యలు

అమరావతి: పోలవరం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్రమాల నిగ్గు తేల్చేందుకు సిద్ధమైన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం హెడ్‌వర్క్స్, కుడి, ఎడమ కాలువ పనులపై విచారణకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా అక్రమాలకు సూత్రధారులు, పాత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్టర్లు దోచుకున్న ప్రజాధనాన్ని రెవెన్యూ రికవరీ తరువాయి 2లో..



# చిదంబరానికి ఊరట



న్యూఢిల్లీ : ఐఎన్ఎక్స్ మీడియా కేసులో అరెస్టయిన కేంద్ర మాజీ మంత్రి పీ చిదంబరం సీబీఐ కస్టడీని సెప్టెంబర్ 5వరకూ సుప్రీం కోర్టు పొడిగించింది. చిదంబరంను ఇప్పుడే తీహార్ జైలుకు తరలించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ మేరకు పేర్కొంది. అరెస్ట్ వారెంట్‌కు వ్యతిరేకంగా ఆయన దాఖలు చేసిన అప్పీల్‌ను ఈనెల 5న విచారణకు చేపట్టనున్నట్టు కోర్టు తెలిపింది.

మరోవైపు ఐఎన్ఎక్స్ మీడియా కేసులో చిదంబరం తదుపరి కస్టడీ అవసరం లేదని, ఆయనను జ్యుడిషియల్ కస్టడీ కింద తీహార్ జైలుకు తరలించాలని సీబీఐ వాదించింది. తనపై జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్‌ను సవాల్ చేస్తూ చిదంబరం దాఖలు చేసిన పిటిషన్‌ను ఈనెల 5న విచారిస్తామని జస్టిస్ ఆర్ భానుమతి, ఏఎస్ బొపన్నలతో కూడిన సుప్రీం బెంచ్ పేర్కొంది. దిగువ కోర్టుల అధికార పరిధిలో తాము జోక్యం చేసుకోరాదని తాము గుర్తెరిగామని వ్యాఖ్యానించింది.



# వైఎస్సార్ పథకాలు దేశానికే ఆదర్శం

### వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ

తాడేపల్లి: పేద ప్రజల సంక్షేమానికి గొప్ప పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి బొత్స పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహానేతకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఇళ్లు, పింఛన్ వంటి పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని గుర్తుచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించారని తెలిపారు. ఆరోగ్యశ్రీ లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు.

**ఏపీ భవన్‌లో వైఎస్సార్ వర్ధంతి..**

వైఎస్సార్‌సీపీ నేత పోతల ప్రసాద్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మహానేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి!



తెలంగాణ: తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష్య బాధ్యతలను ఎంపీ రేవంత్ రెడ్డికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీతో ఆయన ప్రత్యేకంగా భేటీ అవడం ఈ వార్తలకు మరింత ఊతమిస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ప్రశ్నించే గొంతుకకు కీలక పదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. మల్కాజ్‌గిరి ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో పాటు మంగళవారం (సెప్టెంబర్ 3) మధ్యాహ్నం కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని కలిశారు. రేవంత్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా నియమిస్తారనే వార్తల నేపథ్యంలో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష్య బాధ్యతలను ఎంపీ రేవంత్ రెడ్డికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీతో ఆయన అయితే పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని మర్యాద తరువాయి 2లో..




## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్



సబ్బవరం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జననేత మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 10వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధు లుగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పాల్గొని ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. తరువాత వైసిపి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లా డుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజలను ఆకట్టుకునే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల మనస్సును దోచుకున్న నిజమైన నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 90 రోజులకే అనేక సంక్షేమ ఎథకాలు అమలు చేసి, పార్ల మెంట్ సమావేశంలో 19 బిల్లులు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అన్నారు.

ఈ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, మండల పార్టీ అధ్యక్షులు తుంపాల అప్పారావు, వనం అచ్చెం నాయుడు, కొటాన వెంకటరమణ, మండల సముద్రం, కర్రి బాబు, ధనిమిరెడ్డి శ్రీనువాసరావు, సబ్బవరపు నాగభూషణ్, బి.మహలక్ష్మినాయుడు, శరగడం రాము, పల్లా కృష్ణ, సబ్బవరపు సత్యనారాయణ, బొకం అప్పల నాయుడు, సబ్బవరపు నారాయణ మూర్తి, సబ్బవరపు ముత్యాలనాయుడు, కాపు శెట్టి శేషు, గొర్లి అచ్చెంనాయుడు, టిశేఖర్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరవాడలో వైయస్ఆర్ వర్ధంతి



పరవాడ:మండలకేంద్రమైనపరవాడలో సోమవారము శ్రీ''శే''స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డివర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజు హజరై అయన చేతులుమీదగా పరవాడసంతబయలు గల వైయస్ అర్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరము ఆయన మాట్లడుతూ వైయస్ అర్ ప్రతిపేదవాడు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారనీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,జిల్లా ప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు, మండల పార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పల నాయుడు, గెడ్డంఉమ, పైల హరేష్ బండారు రామారావు, చుక్క రవికుమార్, పెదిశెట్టిశేఖర్, బొడ్డపు చిన్నా రావు, పైలటివి అప్పారావు, వెన్నెల సన్యాశిరావు, వెన్నెల అప్పా రావు, కావలివాసు, పోతల అప్పల నాయుడు, బొండా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

శ్రీకాకుళం: రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ నెల 6వ తేదీన శ్రీకాకుళంలో పర్యటించనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ జె నివాస్ ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 6వ తేదీ ఉదయం పలాస వచ్చి అచ్చట పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఎచ్చెర్ల రిజర్వు పోలీస్ క్వార్టర్సు ప్రాంగణంలోగల హెలీపాడ్‌కు మధ్యాహ్నం చేరుకుంటారు. అచ్చట నుండి ట్రిపుల్ ఐటి చేరుకుని నూతనంగా నిర్మించిన అకడమిక్ బ్లాక్, బాలురు, బాలికల వసతి గృహాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం ట్రిపుల్ ఐటి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉంది. అనంతరం శ్రీకాకుళం మండలం సింగుపురం కెజిబివి సమీపంలో నిర్మించిన అక్షయ పాత్ర సంస్థ కేంద్రీయ వంట గదిని ప్రారంభిస్తారు.

ట్రిపుల్ ఐటిలో నిర్వహించే కార్యక్రమం, సింగుపురం అక్షయ పాత్ర సంస్థ కార్యక్రమంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.ఎం.సాయికాంత్ వర్మ, ట్రిపుల్ ఐటి డైరక్టర్ డా.ఎస్.హర శ్రీరాములు, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, తహశీల్దార్లు ఎస్.సుధాసాగర్, ఐ.టి.కుమార్, రహదారులు భవనాల శాఖ ఇన్చార్జ్ కార్యనిర్వహక ఇంజనీరు గౌరీశ్వర రావు, డి.ఇ గణపతిరావు, ఆర్.జి.యు.ఐ.టి విశ్వవిద్యాలయం ఇంజనీర్ కె.సోమనాథ్ శాస్త్రి, సంస్థ ఇంజనీర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ అనుపు మహొత్సవంలో జాగ్రత్తలు తప్పనిసరి

### సబ్బవరం సిఐ ఆర్.వి.వి.ఎస్.ఎస్.చంద్రశేఖర్‌రావు



సబ్బవరం : మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి మహొత్సవాలు నిర్వాహకులు అనుపు మహొత్సవరంలోతగు జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలని సబ్బవరం సిఐ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళ వారం సిఐ చంద్రశేఖర్‌రావు విలేకర్లతో మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఎట్టి పరిస్థితుల లోను తొమ్మిది రోజులు మించ కూడదని అన్నారు. అలాగే నిమజ్జనం రోజున బాణాసంచాలు కాల్చడం నిషేధించామన్నారు. ముఖ్యంగా అనుపు రోజున విగ్రహాలు నిమజ్జనం చేసే కాలువలు, చెరువులు, గెడ్డలు గుర్తించి తెలియజేయాలన్నారు. ముఖ్యంగా నిమజ్జనం కోసం నీటిలో దిగే వ్యక్తులు ఎంత మంది సంఖ్య అనేది తమకు తప్పనిసరిగా తెలపాలన్నారు. గణేష్ మందిరాలు దగ్గర మైక్, లౌడ్ స్పీకర్లు ప్రతీ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వినియోగించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## నాణ్యమైన బియ్యం రెడీ

శ్రీకాకుళం : తెల్ల రేషన్ కార్డులపై నాణ్యమైన బియ్యం పంపిణీకి సీఎం వైఎస్ జగన్ శ్రీకాకుళం జిల్లాలో శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో అందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సన్న బియ్యం ప్యాకెట్లు తొలి విడత చేరు కున్నాయి. మరో రెండు రోజుల్లో జిల్లాకు కావాల్సిన సరుకంతా వచ్చే అవకాశముంది. ఈ బియ్యం ప్యాకెట్లను ఈనెల 28 నాటికి అన్ని ఎఫ్‌పి షాపులకు చేరవేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

మొదటి పేజీ తరువాయి

## చంద్రయాన్-2 కీలక దశ విజయవంతం

చేరుకోనుంది. దీంతో చంద్రయాన్-2 ప్రయోగం జాబిల్లికి అత్యంత చేరువలోకి చేరుకోగలిగింది. జూలై 22న శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్-2 కొద్దిరోజుల పాటు భూకక్ష్యలో పరిభ్రమించి ఆగస్ట్20న చంద్రుడి కక్ష్యలోని ప్రవేశించిన విషయం తెలిసిందే. ఆ తరువాత నాలుగుసార్లు దాని కక్ష్యని శాస్త్రవేత్తలు తగించారు. ఆదివారం సాయంత్రం ఐదోసారి తగ్గింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయగలిగారు. దీంతో? చంద్రయాన్-2 అత్యంత కీలక దశను విజయవంతంగా పూర్తిచేయగలిగింది.

## ఉద్దానం సమస్యపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

చేసింది. కాగా ప్రభుత్వ నిర్ణయం పట్ల కిడ్నీ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి కాకముందే తమ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

కిడ్నీ బాధితులకు 'భరోసా'గా రూ.10 వేలు

కాగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రోజు నుంచే కిడ్నీ బాధితులకు నెలకు రూ. 10 వేల పెన్షన్ ఇస్తున్న సంగతి తెలిసిందే. సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంతో పర్యటించారు. కిడ్నీ బాధితుల అవస్థలను చూసి ఆయన చలించిపోయారు. వారి గోడు విన్న వైఎస్ జగన్ 'మనం అధికారంలోకి వస్తే నెలకు రూ.10 వేల ఇస్తా'నని మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం వారికిచ్చే పింఛను రూ.10 వేలకు పెంచారు. రాష్ట్రంలో సుమారు 8,500 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ చేయించుకుంటున్నారు. వీరిలో ఎక్కువ మంది శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలోని 112 గ్రామాల్లో ఉన్నారు. ఆ తర్వాత క ృష్ణా జిల్లా జి.కొండూరు, ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో డయాలసిస్ బాధితులు ఉన్నారు. వీళ్లందరూ పేదవాళ్లే. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో 4 వేల మందికి మాత్రమే నెలకు రూ.2,500 చొప్పున పింఛను ఇచ్చేవారు. 2019 ఫిబ్రవరి తరువాత 8,500 మందికి రూ.3,500 చొప్పున రూ.2.80 కోట్లను వ్యయం చేశారు. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక రూ.10 వేల చొప్పున 8,500 మందికి నెలకు రూ.8.50 కోట్లను చెల్లిస్తున్నారు. కేవలం కిడ్నీ బాధితులకు ఇచ్చే పింఛను వ్యయమే ఏడాదికి రూ.102 కోట్లు కానుంది. అంతే కాకుండా ఉద్దాన సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఇపుడు రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నో ఏళ్లుగా పట్టి పీడిస్తున్న ఉద్దాన సమస్యపై సీఎం జగన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం కిడ్నీ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా పాలిట దేవుడయ్యారని ప్రశంసిస్తున్నారు. కిడ్నీ డయాలసిస్ రోగులకు ఇచ్చిన మాటను ఆయన నిలబెట్టుకున్నారంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పోలవరంపై 3 బృందాలు

చట్టం ప్రయోగించి తిరిగి వసూలు చేయనుంది. టీడీపీ హయాంలో ఇంజనీరింగ్ పనుల్లో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం తెలిసిందే. తొలుత పోలవరం పనులపై విచారణ చేసిన నిపుణుల కమిటీ రూ.3,128.31 కోట్ల మేర అక్రమాలు జరిగాయని తేల్చింది. లోతుగా విచారణ చేస్తే మరిన్ని అక్రమాలు బహిర్గతమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన విజిలెన్స్ విభాగం డీజీ (డైరెక్టర్ జనరల్) రాజేంద్రనాథ్‌రెడ్డి పోలవరం పనులపై విచారణకు మూడు బ ృందాలను ఏర్పాటు చేశారు. హెడ్‌వర్క్స్, కుడి, ఎడమ కాలువల పనుల్లో చోటు చేసుకున్న అక్రమాలపై ఈ మూడు బ ృందాలు వేర్వేరుగా విచారణ జరిపి నివేదిక ఇవ్వనున్నాయి. పనులను పర్యవేక్షించిన అధికారులు రాతపూర్వకంగా ఇచ్చే వివరణలో సూత్రధారుల పేర్లను వెల్లడిస్తే ప్రభుత్వం వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోనుంది. విజిలెన్స్ విభాగం శరవేగంగా కదులుతుండటంతో గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేతలు, ఇందులో ప్రమేయం ఉన్న అధికారులు, కాంట్రాక్టర్లలో కలకలం రేగుతోంది.

ఎస్ఈలకు విజిలెన్స్ లేఖలు...

పోలవరం హెడ్‌వర్క్స్, కుడి, ఎడమ కాలువల అంచనా వ్యయం 2010%--11, 2004--%05 ధరల ప్రకారం ఎంత? ఏ ప్యాకేజీల పనులను ఏ కాంట్రాక్టర్లకు ఎంత ధరకు అప్పగించారు. 2015%--%16 ధరలను వర్తింపజేసిన తర్వాత అంచనా వ్యయం ఎంత పెరిగింది? వాటికి సంబంధించిన ఎస్టిమేట్ కాపీలను తక్షణమే అప్పగించాలంటూ పోలవరం సీఈ సుధాకర్‌బాబుతోపాటు హెడ్ వర్క్స్, కుడి, ఎడమ కాలువల పనులను పర్యవేక్షించే ఎస్ఈలకు విజిలెన్స్ విభాగం లేఖలు రాసింది.

టెండర్ల ద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఎంత పరిమాణం పనులు చేశారు? ఎంత బిల్లులు చెల్లించారు? 60 సీ నిబంధన కింద ఎంత పరిమాణం పనులు తొలగించారు? కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం ఆ పనుల విలువ ఎంత? నామినేషన్‌పై కొత్త కాంట్రాక్టర్లకు ఎంత విలువకు అప్పగించారు? వాటికి సంబంధించిన అగ్రిమెంట్ కాపీలు ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి!

పూర్వకంగా కలిసినట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోని పార్టీ వ్యవహారాలపై ఆమెతో చర్చించినట్టు వెల్లడించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారనే అంశంపై ఆయన స్పందించాల్సి ఉంది. సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇప్పటికే పలువురు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

టీపీసీసీ ప్రస్తుత అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి పనితీరుపై చాలా కాలంగా విమర్శలు వస్తున్నాయి. మరోవైపు.. కోమటిరెడ్డి బ్రదర్స్ ఎప్పటి నుంచో టీపీసీసీ పదవిపై కన్నేశారు. టీపీసీసీ బాధ్యతలు తమకు అప్పగిస్తే పార్టీని మరింత బలోపేతం చేస్తామని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో బహిరంగంగానే వ్యాఖ్యానించారు. అటు పలువురు సీనియర్ నేతలు కూడా ఈ పదవిపై కన్నేశారు. అయితే.. అగ్ర నేతలందరినీ వెనక్కినెట్టి టీపీసీసీ రేసులో రేవంత్ రెడ్డి అందరి కంటే ముందు వరసలో నిలవడం గమనార్హం.

గాంధీ కుటుంబంతో ఆది నుంచి సన్నిహితంగా..

రేవంత్ రెడ్డి టీడీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి సోనియా గాంధీ కుటుంబానికి సన్నిహితంగా ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు చేరడంలో, కీలక నేతలు పార్టీని వీడకుండా చేయడంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. అయితే.. ఇటీవల లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం తర్వాత ఆయన బీజేపీలో చేరతారంటూ ప్రచారం జరిగింది. ఆ వార్తలపై ఆయన స్పష్టత ఇచ్చారు. తనకు పార్టీ మారే ఆలోచన లేదని తేల్చి చెప్పారు.

## సమస్యలు పరిష్కరించాలని డప్పు కార్మికుల ఆందోళన




మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న డప్పు కళాకారులు

మాకవరపాలెం : డప్పు కళాకారులు సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ డప్పు కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. 45 ఏళ్ల పెన్షన్ ఇవ్వాలని, ప్రతి డప్పు కళాకారులు కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డప్పు కళాకారులకి గజ్జలు ఇవ్వాలని డప్పు కళాకారులు అందరికీ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, డప్పు కళాకారులు అందరికీ వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక రుణాలు ఇవ్వాలని డప్పు కళాకారులు కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డప్పు తప్పు కళాకారులు అందరికీ బస్సు, ట్రైన్‌లో ప్రయాణాల్లో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం నాయకులు అప్పారావు, కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు దాసరి దేవుడు పాల్గొన్నారు.

## చోడవరం రామ్మోహనరావు పేటలో ఆకట్టుకుంటున్న కోదండ విఘ్నేశ్వరుడు

**- రామాయణ ఘట్టాలతో శిల్పాలను తీర్చిదిద్దిన శిల్పి వడ్డాది అమర్‌నాద్**

**- పిల్లలను, పెద్దలను ఆకట్టుకుంటున్న వైనం, చూసేందుకు భారీగా తరలివస్తున్న భక్తులు**



చోడవరం రామ్మోహన్‌రావుపేటలో రామాయణ ఇతిహాసంతో ఏర్పాటు చేసిన వినాయక మండపం

చోడవరం : వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చోడవరం పట్టణంలోని రామ్మోహన్‌రావుపేట, రెల్లి వీధి శ్రీ సిద్ది వినాయక పోలమాంబ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోదండ విఘ్నేశ్వరుని మండపం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. స్థానిక చిత్ర కళాకారుడు(పెయింటర్) వడ్డాది అమర్‌నాద్‌చే రామానంలోని పలు ఘట్టాలు తీర్చిదిద్దిన వైనం పిల్లలను, పెద్దలను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇక్కడి విఘ్నేశ్వరుని దర్శనానికి వచ్చిన వారికి రామాయణంలోని ప్రముఖ ఘట్టాలైన పర్ణశాల, రావణాసురుడు సీతమ్మ అపహరణ, వానరులచే వారధి నిర్మాణం, అశోకవనంలోని సీతమ్మ జాడ కనుగొన్న హనుమంతుడు, సముద్రం లంఘిస్తున్న హనుమంతుడు, రామకథను గానం చేస్తున్న లవకుశలు, రేగు పండ్లు తినిపిస్తున్న శబరి,ఇలా అనేక అంశాలను కళ్లకు కట్టినట్టుగా గణేష్ మండపాన్ని తీర్చి దిద్దడంతో, మండపంలో సుందరకాండ దృశ్యాలను సందర్శించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను వెంట తీసుకువచ్చి రామాయణ విశేషాలను నెమరువేసుకుంటున్నారు.

నేటి పిల్లలకు ఉపయుక్తంగా ఉండే ఇలాంటి మంచి కాన్సెప్ట్‌తో తీర్చిదిద్దిన శిల్పి వడ్డాది అమర్‌నాద్‌ను పలువురు అభినందనలతో ముంచుతున్నారు. సుమారు 60 వేల రూపాయలతో నిర్మాణం చేపట్టిన ఈ మండపానికి సింగంపల్లి పోలిరాజు, మహాలక్ష్మణరావు, వడ్డాది వెంకటరమణ, సునీల్‌కుమార్, స్వామి, సింగంపల్లి వీరరాజు, గుల్ల నాని, వెంకటేష్, స్థానిక భక్తులు తదితరులు సహాయ సహకారాలు అందించారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి .....జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మీద తనకున్న అభిమానం సుస్థిరమైనదని, ఎలాంటి పరిస్థితుల్లోను తగ్గదని జై అనకాపల్లి సేన వ్యవస్థాపకుడు కొణతాల సీతారాం అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో పవన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీతారాం మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిరావేం నుంచి పార్టీ పటిష్టం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అయితే గడిచిన ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వకుండా వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తికి టికెట్ ఇచ్చి పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టడం బాధ కలిగించిందన్నారు. కానీ పవన్ కళ్యాణ్ మీద ఎలాంటి ద్వేషం లేదన్నారు. రెడ్డి, చౌదరి రాజ్యాలకు జనసేన ప్రత్యామ్నాయం అవుతుందని ఆశించినా అది సాధ్యం కాలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని సీతారాం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ అభిమానులు దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, సురభి హరీష్, గల్లా వినోద్, షేక్ ఉమర్, కాండ్రేగుల సునీల్, కాండ్రేగుల దిలీపు, ప్రభు, బిట్టు, సాయి, రాజనాల శ్రీకాంత్, కోరుకొండ జగదీష్, కోరుకొండ సురేష్, కాకినాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫియట్ కంపెనీకి గీతం విద్యార్ధుల ఎంపిక

## ఐటితో పాటు కోర్ ఇంజనీరింగ్‌లో సత్తా



సాగర్‌నగర్: ప్రఖ్యాత ఆటోమొబైల్ పరిశ్రమల ఫియట్ ఇండియా ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో నలుగురు గీతం ఇంజనీరింగ్ విద్యార్ధులను ఎంపిక చేసుకుంది. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ పాండా, జనరల్ మేనేజర్ మణికందన్‌లతో కూడిన నియామకపు బృందం గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలను నిర్వహించింది. దేశంలోని ప్రతి రాష్ట్రం నుంచి స్వల్ప సంఖ్యలో మాత్రమే ఈ ఎంపికలు నిర్వహించే ఫియట్ కంపెనీ ముగ్గురు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్ధులకు, ఒక ఇసిఇ విభాగం విద్యార్థినికి ఈ ఏడాది అవకాశం కల్పించిందని గీతం ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి కమాండర్ గురుమూర్తి గంగాధరన్ తెలిపారు.కాగా ఎంపికయిన విద్యార్ధులకు రూ.6 లక్షల వార్షిక వేతనాన్ని అందించనున్నారని తెలిపారు.గీతం విద్యార్ధులకు ఇంటర్న్‌షిప్ అందిస్తామని ఫియట్ కంపెనీ ప్రకటించిందన్నారు.

***వాహన తయారీ నైపుణ్యానికి ప్రశంసలు:***

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్ధులు ఆటోమొబైల్ రంగంపై ఉన్న ఆసక్తి కొద్ది స్వయంగా వాహనాలను డిజైన్ చేసుకుని జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడం ఫియట్ కంపెనీ ప్రశంసలు అందుకుందని గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్. సత్యనారాయణ తెలిపారు. ఎమ్-బాజా, ఇ-బాజా వంటి పోటీలలో పాల్గొనడానికి విద్యార్ధులు గీతం ఆటోమోటివ్ క్లబ్, సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ ద్వారా స్వయంగా వాహనాలను తయారు చేసుకోవడం ఫియిట్ కంపెనీ ఉద్యోగాలు సాధించడానికి ఉపయోగపడిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది సహితం విద్యార్ధులు పోటీలకు సిద్ధం అవుతున్నారని వెల్లడించారు

కాగా ఎంపికయిన విద్యార్ధులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ విద్యార్ధులను అభినందించారు.

## జిల్లా మంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు

# వెనక్కి తీసుకోవాలి



మధురవాడ : జిల్లా మంత్రి అవంతి పై మాజీ మంత్రి గంటా చేసిన అనుచిత వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని మధురవాడ కి చెందిన నాలుగైదు వార్డుల వైకాపా శ్రేణులు నాయకులు ఘాటుగా స్పందించారు. మధురవాడ ఐదవ వార్డు వైకాపా అధ్యక్షుడు పోతన శ్రీనివాస రావు నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ శ్రేణులు, నాయకులు మాట్లాడుతూ జిల్లా మంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసికొని బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో గంటా ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంత్రి అవంతి కి లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇటువంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు, ఇలాంటి వ్యాఖ్యల ద్వారా జిల్లాలో తన ఉనికి చాటుకోవడం కోసం చౌకబారు రాజకీయాలకు మాజీ మంత్రి గంటా తెరలేపుతున్నారని ఇటువంటి విష సంస్కృతి జిల్లా కి మంచిది కాదని, మచ్చలేని నాయకుడు పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గంటా ప్రజల ముందుకు వచ్చి మంత్రి అవంతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదురుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, సూరిబాబు, మారుతి ప్రసాద్, రమణ మూర్తి, రామారావు, రవి, జె ఎస్ రెడ్డి, మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో ప్రభుత్వ భవనాలు



కోటవురట్ల : శిధిలావస్థలో ఉన్న ఎన్నో ప్రభుత్వ భవనాలు దర్శనమిస్తున్నాయి. కూలిపోతుందనే ఉద్దేశ్యంతో ఖాళీ చేసి ఊరుకుంటున్నారు. అనంతరం ఎవరూ పట్టించుకోవడం లేదు. దీని వల్ల ఎంతో విలువైన ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉండిపోతుంది. ఈ భవనాలను తొలగిస్తే రూ.కోట్లు విలువ చేసే భూమి అందుబాటులోకి వస్తుంది. దీనిని ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు లేదా ఇతరత్రా అవసరాలకు వినియోగించుకోవచ్చు. అధికారులు మాత్రం ఈ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఏ శాఖకైనా కొత్త భవనం అవసరమైతే స్థలం కోసం వెదుకుతున్నారు. కానీ అందుబాటులో ఉన్న స్థలాల జోలికి పోవడం లేదు. మండల కేంద్రంలో ఆర్‌అండ్‌బి శాఖకు చెందిన గెస్ట్ హౌస్ శిధిలావస్థలో ఉంది. సుమారు ఎకరా స్థలం ఏళ్ల తరబడి అలాగే ఉంది. మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయశాఖ, పిఆర్ భవనం, గొడౌన్, ఫ్యాషన్ టెక్నాలజీ కోసం అన్ని హంగులతో ఏర్పాటు చేసిన గొడౌన్, మినీ డెయిరీ కోసం నిర్మించిన భవనం, రాట్నాలపాలెంలో ఎస్సీ బాలుర వసతి గృహం భవనం, మండల పరిషత్ సమావేశ మందిరం(పాతది), వెలుగు కార్యాలయం(పాతవి), పూర్తిగా శిధిలమై కూలిపోతున్నాయి. ఈ శిధిల భవనాలను తొలగిస్తే సుమారు 3 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం వ్యవసాయశాఖకు సొంత భవనం లేకపోవడంతో శిధిల భవనాలల్లోకి ఏడాదికో దానిలోకి మారుతూ కాలక్షేపం చేస్తున్నారు. కొత్త భవనం మంజూరైనా నిధులు లేక కాలయాపన చేస్తున్నారు. అధికారులు ఈ శిధిల భవనాలపై దృష్టిసారిస్తే రూ.కోట్లు విలువ చేసే స్థలం వాడుకలోకి వస్తుంది.

## ఈకేవైసి లేకున్నా రేషన్ పంపిణీ

రోలుగుంట : ఈకేవైసి లేకున్నా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందిస్తామని, దీనిపై లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రోలుగుంట తహశీల్దార్ లింగయ్య చెప్పారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈకేవైసి నమోదుపై ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి ఈ విధానంలో కొన్ని మార్పులు చేసిందన్నారు. ఈ నెలలో ఈకేవైసి ప్రక్రియ అన్ని పాఠశాలల్లో ప్రత్యేక బృందాలచే పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ప్రజలెవరూ ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు. ఈ నెలకు సంబంధించి రేషన్ సరుకులను ఎప్పటిలాగానే పొందవచ్చునన్నారు. ఇప్పటికే 50శాతం పైగా ఈకేవైసి ప్రక్రియ పూర్తి చేశామన్నారు. మిగతా ప్రక్రియ వచ్చే మూడు నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు.

# దేశ సౌభాగ్యసారధులు కళాకారులు



విశాఖ సిటీ: దేశ సౌభాగ్యం, ఖ్యాతిని పెంపొందిచేందుకు కళాకారుల కృషి ప్రశంసనీయమైనది విఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల భరతనాట్యం సదస్సును ఆయన మంగళవారం విజెఎఫ్ వినోదవేదికలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాప్రదర్శన ద్వారా దేశ, విదేశాల్లో కళాకారుల పర్యటిస్తూ మన ప్రాంత ప్రతిష్టతను చాటిచెబుతంటారని అభినందించారు.

గౌరవ అతిధిగా హాజరైన ఎ.యు. రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ విశాఖను రసకళానిలయంగా అభినందించారు. ఇక్కడి ప్రతిభ విశ్వఖ్యాతిని తెచ్చిపెడుతున్నదన్నారు. విశాఖ కళాకారులకు ప్రభుత్వ సాంస్కృతికోత్సవాల్లో పెద్దపీట వేయాల్సి ఉందన్నారు. వైకాపా సమన్వయకర్త కె.కె. రాజు మట్లాడుతూ విద్యాభ్యాసం చేస్తున్నప్పటి నుంచే కళారంగంలో చిన్నారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కళకు ఎల్లలు లేవని, బంగ్లాదేశ్ నుంచి వచ్చి విశాఖ బాలలకు భరతనాట్యంలో శిక్షణ ఇస్తున్న ప్రియంకా సర్కార్ నిరూపించారనన్నారు. విశాఖ మీడియా సైతం సాంస్కృతిక రంగానికి తగిన ప్రాధాన్యతను ఇస్తూ ప్రోత్సహిస్తున్నదన్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ సంస్థ అధ్యక్షుడు, కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ సారధ్యం వహించిన కార్యక్రమంలో మాజీ కార్మిక సంక్షేమాధికారి పోర్టు ట్రస్ట్ డాక్టర్ ఎస్వీ. భాస్కరరావు, ఎస్. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోల్‌కతా రవీంద్రభారతి విశ్వవిద్యాలయం పోస్టుగ్రాడ్యుషన్ (డాన్స్) ప్రియాంక సర్కార్‌ను అతిధులు ఘనంగా సత్కరించారు. స్కూల్ ఆఫ్ ధియేటర్ ఆర్ట్స్ చిన్నాలు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఆంధ్రబ్యాంక్‌ను యూనియన్ బ్యాంక్‌లో

# విలీనాన్ని ఉపసంహరించుకోవాలి




నర్సీపట్నం : కేంద్ర ప్రభుత్వం ఆంధ్రబ్యాంక్‌ను యూనియన్ బ్యాంకులో విలీనాన్ని ఉప సంహరించుకోవాలని సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మంగళ వారం నర్సీపట్నం ఆంధ్రబ్యాంక్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ బ్యాంక్ 90.85 షేర్ క్యాప్టియల్‌లో 4లక్షల కోట్లు బ్యాంక్ టర్నోవర్ జరుగుతుందన్నారు.

ఇటువంటి బ్యాంకులు రైతులకు, చేతివృత్తుల వారికి చిన్న సన్న కారు రైతులకు, వ్యాపార, ఉద్యోగులకు ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. ఈ బ్యాంకుకు కేవలం ఆంధ్రా బ్యాంక్ అనే పేరున ఇష్టం లేక దురుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ బ్యాంకును యూనియన్ బ్యాంక్‌లో విలీనాన్ని చేస్తుందని, దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, ఎం.రామునాయుడు, రాజుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శివలంక కొండలరావు, రావికమతం మండల కార్యదర్శి జి.జోగిరాజు, రైతు సంఘం నాయకులు జి.నూకునాయుడు, మాకవరపాలెం మండల కార్యదర్శి పి.తాతబ్బాయి, సిపిఎం నాయకులు ఎల్.గౌరి, కెవి.సూర్యప్రభ, ఎ.రాజు, సాపిరెడ్డి నారాయణమూర్తి, నక్కా సత్తిబాబు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ఐసి 63వ వార్షికోత్సవం

## సీనియర్ డివిజనల్ మేనేజర్ పిజి కుమార వైద్యలింగం




విశాఖపట్నం : భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) 63వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 1 నుంచి 7 వరకు వారం రోజుల పాటు వారోత్సవాలను డివిజన్ స్థాయిలో నిర్వహిస్తు న్నట్లు ఆ సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ పిజి కుమార వైద్యలింగం తెలియ జేశారు.

మంగళవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీమా వారోత్సవాలను పురస్కరించుకొని డివిజన్ స్థాయిలో ఉన్న అన్ని కార్యాలయాల్లో కస్టమర్ మీట్, స్కూల్ పిల్లలకు వివిధ రకాల పోటీలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ ట్రోఫీలను బహుకరణ చేస్తామని అన్నారు. ప్రతి ఎల్ఐసి కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి పాలసీదారులకు విశేష సేవలు అందించడం జరుగు తుందని తెలిపారు. ఇందులో భాగంగా సేవ్ వాటర్ సేవ్ లైఫ్ అనే నినాదంతో పోస్టర్ల ద్వారా అన్ని జంక్షన్లో నీటి ఉపయోగాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ మేనేజర్ విద్యాధర్, మార్కెటింగ్ మేనేజర్ మురళీధర్, సి ఆర్ ఆర్ మేనేజర్ సత్యనారాయణ సేల్స్ మేనేజర్ ఎన్. మురళీరాజ్, పాల్గొన్నారు.

# యరకంపేట గ్రామంలో అన్నదాన కార్యక్రమం

నాతవరం : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నవరాత్రుల వినాయక జాతరలో భాగంగా రెండో రోజు మంగళవారం మండలంలోని యరకంపేట గ్రామంలో వంజరి శివ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి అన్నదానం చేశారు. ప్రతీ సంవత్సరం యరకంపేట గ్రామంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వినాయకుడికి దీప ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరహాలరావు, సన్యాసినాయుడు, శ్రీను, శ్రీరాములు, అయ్యప్ప, రమేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆకుమడులకు జీవనం

మాకవరపాలెం : మండలంలో కురుస్తున్న చిన్నపాటి వర్షాలకు ఎండిపోతున్న ఆకుమడులకు జీవనం పోసిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నారుమడులు సిద్దం చేసుకున్నా వర్షాలు లేకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు. కొంత మంది రైతులు బోరు నీటితో నాట్లు పూర్తి చేసుకున్నారు. అనంతరం మడుల్లో నీరు లేక ఎండిపోవడంతో ఆశలు వదులుకున్నారు. ఈ మేరకు వర్షాలు పడటంతో కాస్త ఊరట చెందారు.

# హిమబిందుకు గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్: అప్లయిడ్ మేధమెటిక్స్‌లో జరిపిన పరిశోధనలకు గాను కె. హిమ బిందుకు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లోని గణితశాస్త్ర విభాగంలో మల్టీ క్రెటీరియా డిసిషన్ మేకింగ్‌లో ఫజీ పరిజ్ఞానంపై తాను పరిశోధన జరిపినట్లు డాక్టర్ కె.హిమబిందు తెలిపారు.

# 20వ వార్డులో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



విశాఖపట్నం : దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 10వ వర్ధంతి వేడుకలు 20వ వార్డులో రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం వార్డు మాజీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో వెంకటపతిరాజనగర్ కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, జివిఎంసి 20వ వార్డు మాజీ కార్పొరేటర్, వార్డు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 8న పొగడ చెట్టు పత్రితో అమ్మవారికి అధివాస మహోత్సవము




యాతపాలెం గ్రామము, అరిపాక పంచాయితీ, సబ్బవరం మండలంలో గల భువనేశ్వరి దేవి ఆరాధన పీఠంలో ఈ నెల 8వ తేదీన అమ్మవారికి పొగడ చెట్టు పత్రితో ఆధివాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఓంకార ఋషి తెలిపారు. పొగడ చెట్టు పత్రితో పలు రకాల వ్యాధులు నయమవుతాయని తెలిపారు. నరాల బలహీనత, దీని కషాయం తాగితే బలహీనత తగ్గుతాదన్నారు. పొగడ చెట్టు పత్రితో దేహ బాధలను తొలగించి శుద్ధి చేస్తుందన్నారు. పూజకు హాజరయ్యేవారు పాలు, చీర, జాకెట్టు, పూజాసామగ్రితో పూజలు నిర్వహించుకోవాలని ఓంకార్ ఋషి కోరారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ 15, 31, 44వ వార్డు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం. కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వ వార్డు నాగేంద్ర, తదిలరులు పాల్గొన్నారు.

## నీలమ్మ వేప చెట్టు వద్ద నవరాత్రి మహోత్సవములు



విశాఖపట్నం: శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి మహోత్సవాలు నీలమ్మ వేపచెట్టు వద్ద ఘనంగా నిర్వహిస్తున్నారు. కోలాసాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పూజారి విశ్వనాధ శర్మ, బాలకృష్ణ వినాయకుని పూజలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యోదయ స్కూలు కరస్పాండెంట్ భగీరథ కుమార్, విజయ శర్మ, శ్రీను, అఖిల్, తదితరులు పాల్గొన్నారు. స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# విజయభాను
## సంపాదకీయం

### జన్యుసవరణపై తీవ్ర స్పందన

చైనాలోని ఒక శాస్త్రవేత్త ఇద్దరు గర్భస్థ శిశువులకు జన్యు సవరణ జరిపినట్టు వెలువడిన వార్త ప్రపంచవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించింది. హెచ్ఐవీ సోకకుండా నిరోధించడానికి వీలుగా జన్యు సవరణ జరిపినట్టు ఆయన వెల్లడించారు. హె జియాంకుయి అనే ఈ శాస్త్రవేత్త ఎంతో కాలంగా జన్యు సవరణపై పరిశోధనలు జరుపుతున్న మాట నిజమే అయినప్పటికీ, ఇద్దరు శిశువులపై ఈ ప్రక్రియను ప్రయోగించి చూశారా అనే సందేహం ఇంకా నివృత్తి కాలేదు. అయినప్పటికీ ఈ జన్యుసవరణ మానవులపై చూపే ప్రభావాలు, దుష్ప్రభావాల తీవ్ర మూలంగా ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తల నుంచి తీవ్ర స్పందన వచ్చింది. చైనా ప్రభుత్వం కూడా వెంటనే ఈ పరిశోధనలను నిలిపివేస్తామని ప్రకటించింది. అంతర్జాతీయ ఒత్తిడి మూలంగా శాస్త్రవేత్త జియాంకుయి కూడా మనుషులపై జన్యు సవరణను నిలిపివేస్తున్నట్టు ప్రకటించక తప్పలేదు. ఇటీవలికాలంలో కృత్రిమ మేధ, యంత్ర మానవులు, జన్యు మార్పిడి వంటి అనేక రంగాలలో పరిశోధనలు సాగుతున్నాయి. ఈ పరిశోధనలు మానవాళి జీవన విధానాలను భారీగా మార్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవాళి సంక్షేమానికే కాకుండా, వినాశనానికి కూడా ఉపయోగించు కోవచ్చుననేదే ఆందోళనకు కారణం. తాజా జన్యు సవరణను క్రిస్పర్ కాస్9 అనే ప్రక్రియ ద్వారా జరిపినట్టు చైనా శాస్త్రవేత్త చెప్పుకుంటున్నారు. క్రిస్పర్ అనేది జీవ విధానం ద్వారానే డీఎన్ఏను మార్చే ప్రక్రియ. వైరస్ సోకినప్పుడు బ్యాక్టీరియా ఏ విధంగా కాపాడుకుంటుందనే విషయమై పరిశోధన చేస్తున్న జెనిఫర్ డైడ్నా అనే శాస్త్రవేత్త 2012లో దీనిని కనుగొన్నారు. దాడికి గురైన బ్యాక్టీరియా ఒక రకమైన జన్యుపదార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ పదార్థం కాస్9 అనే ప్రొటీన్‌తో కలిసి వైరస్‌ను డీఎన్ఏను విడగొట్టి నిశ్చేతనం చేస్తుంది. ఈ కొత్త విధానాన్ని కనుక్కోవడంతో జన్యు పరిశోధనలో విప్లవాత్మక మార్పు చోటుచేసుకున్నది. శాస్త్రవేత్తలు ఇదే ప్రక్రియను ఉపయోగించి జన్యువును సవరించడం, తొలిగించడం, కొత్తది ప్రవేశపెట్టడం వంటివి చేస్తున్నారు. కోట్లాది రసాయన మిశ్రమాలతో కూడుకున్న జన్యు సంకేతాలను సులువుగా పరిశీలించి, సూక్ష్మమార్పులు చేయడం సాధారణమైపోయింది. గతంలోనూ ఒకటి రెండు జన్యుసవరణ ప్రక్రియలను శాస్త్రవేత్తలు ఉపయోగిస్తున్నారు. లండన్‌లో ఒక ప్రక్రియ ద్వారా క్యాన్సర్‌ను అరికట్టడం సాధ్యమైంది. ఎయిడ్స్‌కు చికిత్స చేయడంలో కూడా కొంత ముందడుగు పడ్డది. ఇతర వ్యాధుల విషయంలోనూ పరిశోధన సాగుతున్నది. అయితే ఈ క్రిస్పర్ అత్యంత సులభమైన, చౌకైన ప్రక్రియ. దీంతో వృక్ష జంతుజాలంతో సహా అన్ని రకాల పరిశోధనలకు ఈ ప్రక్రి య ఊతం ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా జీవసాంకేతిక పరిశోధనశాలలు ఈ ప్రయోగాలు సాగిస్తున్నాయి. మానవులకు సంబంధించి అయితే, వంశపారం పర్యంగా వచ్చే జన్యుపరమైన వ్యాధులకు చికిత్స దీని ద్వారా లభిస్తుందనే అభిప్రాయం ఉన్నది. క్యాన్సర్ వంటి వ్యాధులకు కూడా చికిత్స సాధ్యమనే భావిస్తున్నారు. భవిష్యత్తులో జన్యు చికిత్స ప్రాముఖ్యం పెరుగుతుంది కనుక, క్రిస్పర్ ప్రక్రియ పేటెంట్‌పై ఇప్పటికే న్యాయపోరాటం మొదలైంది. ఈ పోరాటంతో సంబంధం లేకుండానే ప్రపంచవ్యాప్తంగా ప్రయోగాలు కూడా సాగుతున్నాయి. జన్యు చికిత్స విజయవంతమై, పేటెంట్ పొందితే కనకవర్షం కురిసినట్టేననే ఆశ కంపెనీలకు ఉన్నది. జన్యు మార్పిడి పరిశోధనలు ఇప్పటికే మొక్కలలో, జంతువులలో సాగుతున్నది. సంతాన సాఫల్యం కోసం వచ్చే జంటల ద్వారా లభించిన పిండాలపై కూడా పరిశోధనలు సాగుతున్నాయి. అయితే ఏ పిండాలనైతే గర్భధారణకు ఉపయోగించకుండా పడేస్తారో వాటిపైనే ప్రయోగాలు సాగుతున్నాయి. కానీ బతికేవారిపై మాత్రం జరుపడం లేదు. భయాందోళనలు, నమ్మకాల కారణంగా శాస్త్ర పురోభివృద్ధిని అడ్డుకోవడం తగదు. అయితే ఈ ప్రయోగాలకు సంబంధించిన భయాందోళనలను కొట్టివేయలేము. తాజా జన్యుసవరణపై దాదాపు నూటా ఇరవై మంది శాస్త్రవేత్తలు కలిసికట్టుగా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. శాస్త్రవిజ్ఞానం వ్యాపార సంస్థల చేతిలో చిక్కి వెర్రితలలు వేస్తుందనేదే శాస్త్రవేత్తల ఆందోళనకు కారణం. ప్రపంచంలో ఆకలిని తీర్చడానికి మొక్కలపై జన్యు పరిశోధనలను సమర్థించుకుంటున్నారు. కానీ ఆహార సమస్యను సరైన సామాజిక, పరిపాలనా విధానాల ద్వారా పరిష్కరించగలమే తప్ప, శాస్త్ర పరిశోధనల ద్వారా కాదు. వరిలో పంది జన్యువును చేర్చడం వంటి విక ృత పోకడలు పెరిగిపోతున్నాయి. కీటకాలను తట్టుకునే శక్తి జన్యుమార్పిడి విత్తనాలకు ఉంటుందనే ప్రచారం సాగుతున్నది.

### దాతలుసహకారంతో కాలవలుపై పలకలు ఏర్పాటు



స్పందించిన శ్రీ కల్కి మానవ సేవ సమితి

పరవాడ: పరవాడ గ్రామంలో చుక్క వారి వీధిలో కాలువలు తెరిచి ఉండటం వల్ల స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై స్పందించిన శ్రీ కల్కి మానవ సేవ సమితి అక్కడ స్థానిక ప్రజల సహకారంతో చుక్క సన్యాసిరావు ఇంటి వద్ద నుండి వర్రి దేముడు ఇంటి వరకు మరియు సిరపువారి వీధిలో సుమారు 200 అడుగులు పొడవు గల మురికి కాలువలపై కాంక్రీటు పలకలు మంగళవారము వేసారు. .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పైల పోతినాయుడు (పెద్దింటి), చుక్క సన్యాసిరావు , పైల హరీష్ , గెడ్డం రమణ , డెక్క చెల్లరావు , గొర్లి చిన్నంనాయుడు , లాలం సన్యాసిరావు , చుక్క అప్పలనాయుడు , పైల జగదీష్ , చుక్క వెంకట్రావు , చిరికి క ృష్ణ మరియు ప్రజలు పాల్గొన్నారు.



విజయ ప్రసాద్ మళ్ళ మాజీ ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్) వీ. వెంకటేశ్వరరావు.

### ఈ నెల 14 న రెవెన్యూ సర్వీసు అసోసియేషన్ ఎన్నికలు

శ్రీకాకుళం : 2019-2022 సం.నికి గాను రెవిన్యూ సర్వీసు అసోసియేషన్ ఎన్నికలను ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసుల అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ జి.శ్రీరామమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవిన్యూ అసోసియేషన్ ప్రెసిడెంటు పోస్టు -1, అసోసియేట్ ప్రెసిడెంట్ పోస్టు-1, వైస్ ప్రెసిడెంట్ లు -4, సెక్రటరీ పోస్టు -1, ఆర్గవైజింగ్ సెక్రటరీ పోస్టు -1, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పోస్టు-1, జాయంట్ సెక్రటరీ పోస్టులు -4, , ట్రెజరర్ పోస్టు -1, 7 ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 4 వైస్-ప్రెసిడెంట్ పోస్టులలో ఒక పోస్టు మహిళకు కేటాయించడం జరిగిందని, 4 జాయంట్ సెక్రటరీ పోస్టులలో ఒక పోస్టు మహిళకు, మరొక పోస్టు డ్రైవరు లేదా ఆఫీసు సబార్డినేటుకు కేటాయించడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఓటర్ల జాబితా ఆగస్టు 29న ప్రచురించడం జరిగిందని, ఈ నెల 3 వ తేదీన తుది జాబితా ప్రచురించబడినదని చెప్పారు. ఎన్నికల అధికారి జి.శ్రీరామమూర్తి నామినేషన్లను స్వీకరిస్తారని, ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసుల అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా రెవిన్యూ అతిథి గృహంలో నామినేషన్లను దాఖలు చేయాలని తెలిపారు. ఈ నెల 14 తేదీ ఉదయం 10.00 గం.ల నుండి మధ్యాహ్నం 11.00 గం.ల వరకు నామినేషన్లను జారీ చేస్తారని, 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం. వరకు నామినేషన్ల దాఖలు, మధ్యాహ్నం 1.00 గం. నుండి 1.30 గం.ల వరకు నామినేషన్ల పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. వేలిడ్ నామినేషన్లను మధ్యాహ్నం 2.00 లకు ప్రచురిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 2.00 గం.ల నుండి 3.00 గం.లలోగా అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చునని చెప్పారు. ఉపసంహరణ అనంతరం మధ్యాహ్నం 3.30 గం.లకు అభ్యర్థుల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూ గెస్టు హౌస్ లో 14వ తేదీ సాయంత్రం 4.00 గం.ల నుండి 6.00 గం.ల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని ఎన్నికల లెక్కింపు అనంతరం ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని, గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం నూతనంగా ఎన్నికైన రెవిన్యూ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టరు వారికి పరిచయం చేసే కార్యక్రమం వుంటుందని ఎన్నికల అధికారి ఈ మేరకు వివరించారు.

### ఈరుడిమెట్ట ప్రాంతాభివృద్ధికి కృషి

నాతవరం : ఈరుడిమెట్ట ప్రాంతాభివృద్ధికి కృషి చేస్తున్నామని వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు అన్నారు. మంగళవారం ఈరుడుమెట్ట వద్ద ఆలయాల సముదాయం, విగ్రహాలు, బుద్ధుని విగ్రహం నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమీలు మాట్లాడుతూ ఈ పవిత్రమైన అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈరుడిమెట్ట మీద పూర్వం నుండి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా స్థానిక పెద్దలు సహకారంతో అనేక ఆలయాల సముదాయాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పైల పోతురాజు, టీడీపీ నాయకులు పారుపల్లి కొండబాబు, వేచలపు శ్రీరామ్మూర్తి, సునీల్‌కుమార్, అంకంరెడ్డి రమణ, చింతకాయల రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### స్వర్ణకార సంఘాల నిరసన

నర్సీపట్నం : ఆచార్యులపై(స్వర్ణకారుల)పై అనుచిత వ్యాఖ్యలను చేసిన లలితా జ్యూయలరీ ఎండి కిరణ్‌కుమార్, ప్రసార చేసిన న్యూస్ ఛానల్‌లు భేషరతుగా క్షమాపణ చెప్పాలని స్వర్ణకార సంఘాల రాష్ట్ర బంద్‌లో భాగంగా మంగళవారం నర్సీపట్నం శ్రీకామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ప్రభుత్వం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారంతా డిమాండ్ చేశారు. అనంతరం కిరణ్‌కుమార్ దిష్టిబమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నంలోని స్వర్ణకారులు పాల్గొన్నారు.

### అప్పన్న పూలతోటకు పూర్వ వైభవం

సింహాచలం: శ్రీ వరాహాలక్ష్మీనరసింహస్వామి వారి కొండ దిగువున గల పురాతన పూలతోటకు తిరిగి పూర్వ వైభవం తీసుకువస్తామని సింహాచలం దేవస్థానం ఈ ఓ ఎం. వేంకటేశ్వర రావు తెలిపారు. మంగళవారం ఇతర సిబ్బందితో కలిసి స్వామి వారి పూలతోట సందర్శించి మొక్కలను మరియు స్వామివారు తిరువీధికి వచ్చేటప్పుడు వేంచేసి ఉండే మండపాన్ని పరిశీలించారు. అనంతరం వేంకటేశ్వర స్వామి ఆలయం ఆంజనేయ విగ్రహం మరియు నూతనంగా కాంప్లెక్స్ కి ఇరువైపులా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌నీ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలతోటను సుందర వనంగా తీర్చి దిద్ది స్వామికి అవసరమగు పూలన్నీ ఇక్కడనుండి వెళ్లే విధంగా సిద్ధం చేస్తామని , గంగ దారనీటిని గ్రావిటీ ద్వారా పూలతోట మొక్కలకు ఉపయోగిస్తామని, వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళే దారిలో ఆర్చిని నిర్మించి రోడ్డును సిద్ధం చేస్తామని, అలాగే భక్తులకు అందుబాటులో ఉండే విధంగా సి ఆర్ ఓ ఆఫీసు ను కొత్తగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ లోకి రెండు మూడు రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏ ఈ ఓ లు రమణ మూర్తి , తిరుమలేశ్వర రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా చవితి వేడుకలు



అనకాపల్లి: మండలంలోని తలారివానిపాలెంలో వైసీపీ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ నారపిన్ని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పాత ఊరు, కొత్త ఊరు రెండు చోట్ల శేఖర్ నేత ృత్వంలో యువత చవితి పందిళ్లు వేసి భారీ విగ్రహాలు నెలకొల్పారు. ఈ సందరేగా శేఖర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ పెంచడంతో పాటు ప్రజల మధ్య సంబంధాలు మెరుగు పరుస్తాయన్నారు. ముఖ్యంగా యువత ఆధ్యాత్మిక రంగం వైపునకు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్న సమారాధనలు కూడా గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తామని ఈ సందరేగా శేఖర్ చెప్పారు.

### వాసవిక్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

చోడవరం: పట్టణంలోని ఉషోదయ కళాశాల ఆవరణలో చోడవరం వాసవి క్లబ్ సభ్యులు మంగళవారం స్వచ్ఛంధ రక్తదాన శిభిరం నిర్వహించారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కె.సి.గుప్తా జయంతి సందర్భంగా విశాఖపట్నం ఏఎస్.రాజా బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 80మంది యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ డీన్ శ్రీనాధు వెంకటవాసు, వాసవి క్లబ్ చాప్టర్ ప్రెసిడెంట్ పసుమర్తి హరిబాబు, జోన్ ఛైర్మన్ సత్యవరపు శ్రీనివాస్, శ్రీనాధ వెంకట మాధవ్, మల్లూరు రాము,వాసవి క్లబ్ అధ్యక్షులు పి.ఎస్.కె.గుప్తా, ఉప్పల చినరాజలింగ గుప్తా, ఉషోదయ కళాశాల ఛైర్మన్ రమణాజీ, వాసవిక్లబ్ యూత్ సభ్యులు, కళాశాలల విద్యార్దులు తదిలరులు పాల్గొన్నారు.



అనకాపల్లి మండలంలో సీతానగరంలో మాజీ సర్పంచ్ సుంకర చంటి ఆద్వర్యంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అద్యాత్మిక రంగం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర రవి, గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజీహెచ్ ప్రాంతంలో వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని కోరుతూ విఘ్నేశ్వరుని వేషధారణలో అవగాహన కల్పిస్తున్న టూటౌన్ ట్రాఫిక్ ఎస్ఐ. సునీల్ బృందం.

### తాళ్లపాలెంలో జూనియర్ కళాశాల
#### ఎమ్మెల్యే అమర్నాథ్



అనకాపల్లి: కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు క ృషి చేస్తానని ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు. అనకాపల్లి మండలం కూండ్రం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందరేగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను, అవసరమైన మౌళిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి, గేటు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యాప్రమాణాలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మద్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మళ్ల బుల్లిబాబు, గొర్లి సూరిబాబు, మందపాటి జానకిరామరాజు, ఆళ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### చిన్నయ్యపాలెంలో జ్వరాలు విజృంభణ

గొలుగొండ : మండలంలో చిన్నయ్యపాలెంలో జ్వరాలు విజృంభించాయి. సుమారు పది మంది డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. పారిశుద్య లోపంతో పాటు దోమల ప్రభావం వల్ల జ్వరాల బారిన పడుతున్నారని వారు తెలిపారు. పోతల పైడితల్లి, పోతల నూకరత్నం, నూకారపు అప్పలనాయుడు, నూకారపు రామలక్ష్మి, బి.జ్యోతితో పాటు మంది తదితరులకు డెంగ్యూ జ్వరం సోకినట్టు గ్రామస్థులు తెలిపారు.

## ‘మహానటి’ ఏ ఒక్కరో కాదు.. అందరూ మహానటిలే
### సహజ నటి జయసుధ

హైదరాబాద్ : చిత్రరంగంలో తనకు ఇద్దరు అన్నదమ్ములు ఉన్నారనీ, వారిలో ఒకరు మోహన్‌బాబు అయితే, మరొకరు మురళీమోహన్ అనీ సహజనటిగా పేరుపొందిన జయసుధ వ్యాఖ్యానించారు. అంతే కాదు.. మనం ‘మహానటి’ అనే మాటను ఒకరికే ఉపయోగిస్తుంటామనీ, కానీ అందరూ మహానటిలేననీ ఆమె అన్నారు. జయసుధకు ‘అభినయ మయూరి’ అనే అవార్డును ఇవ్వనున్నట్లు కళాబంధు టి. సుబ్బరామిరెడ్డి ప్రకటించారు. ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 17న విశాఖపట్నంలో ఆ అవార్డును ప్రదానం చేయనున్నారు. దీనికి సంబంధించి మంగళవారం హైదరాబాద్‌లో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో జయసుధ మాట్లాడారు.

మురళీమోహన్‌తో హీరోయిన్‌గా ఎక్కువ సినిమాల్లో నటించాను. వాటిలో ఎన్నో విజయవంతమయ్యాయి. మహానటి అంటే మనం ఒక్కరే అనుకుంటాం. అందరూ మహానటిలే. మహనటి అయితే తప్ప చిత్రపరిశ్రమలో విజయవంతం కాలేము. నటి జమున నుంచి క్రమశిక్షణ నేర్చుకున్నా. ఆమెకంటూ కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని త్యాగం చెయ్యకుండా సఫలీకృతులయ్యారు. మురళీమోహన్ ఎవర్‌గ్రీన్ హీరో. ఆయన (జుట్టుకి) రంగు వేసుకున్నా, వేసుకోకపోయినా యువకుడిలాగానే కనిపిస్తారు. మా ఇంట్లో జీన్స్ ప్రకారం నా జుట్టు ఊడిపోతోంది. అవార్డులు రాకపోయినా ఫర్వాలేదని అంటుంటాం కానీ, అవార్డులు వస్తే మనసులో సంతోషంగా అనిపిస్తుంది. అవార్డు అనేది మనం చేసిన పనికి గుర్తింపు. కొన్ని అవార్డులు ఇస్తుంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది. ఉదాహరణకు నంది అవార్డులు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాటిని పక్కన పెట్టేశాయి. తమిళనాడు ప్రభుత్వం సినిమా ప్రముఖులకు కలైమామణి అవార్డు ఇస్తూ వస్తోంది. వాళ్లు దాన్ని బాగా చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు వాటిని ఏ పేరుతో ఇస్తారో.. ఇవ్వాలి. వాళ్లే మమ్మల్ని గుర్తించకపోతే ఎలా? మేం చాలా కార్యక్రమాలకు వస్తుంటాం. సాంఘిక కార్యక్రమాలకు రావాలంటే వస్తాం. అలాంటి మమ్మల్ని గుర్తించి అవార్డులిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. దానివల్ల నవ తరానికి కూడా అవార్డు విలువ తెలుస్తుంది. ఎవరిచ్చినా, ఇవ్వకపోయినా సుబ్బరామిరెడ్డి జన్మదినోత్సవానికి అవార్డులు ఇస్తుంటారు. 20 ఏళ్ల నుంచీ నిర్విరామంగా ఆయన అవార్డులు ఇస్తుండటం చాలా గొప్ప విషయం అని ఆమె అన్నారు.

#### జయసుధ అద్భుత నటిః సుబ్బరామిరెడ్డి

అంతకు ముందు కళాబంధు టి. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ఇరవై ఏళ్ల నుంచీ సెప్టెంబర్ 16, 17 తేదీల్లో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నా. సినీ రంగానికి చెందిన ఎంతోమంది గొప్పవాళ్లకు అవార్డులు ఇస్తూ వస్తున్నా. ఇప్పుడు



జయసుధకు ‘అభినయ మయూరి’ అనే అవార్డును ఇవ్వబోతున్నా. ఆమె అద్భుత నటి. మనం గర్వించే నటి. ఆమెది 46 ఏళ్ల కెరీర్. సెప్టెంబర్ 17న విశాఖపట్నంలోని కళావాహిని ఆడిటోరియంలో ఆమెకు అవార్డును ప్రదానం చేస్తాం. దానికి సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు వస్తున్నారు. కొంతమంది సినిమా కళను తక్కువ చేసి మాట్లాడుతుంటారు. కానీ ఎన్నో శాఖల్ని ఇముడ్చుకున్న సినిమా దేవుని సృష్టిలో చాలా గొప్ప కళ. ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి మహానటులు ఏ అవార్డు ప్రకటించినా వచ్చి తీసుకునేవాళ్లు. ఇప్పటి హీరోలు వాళ్లను ఫాలో కావడం లేదు అన్నారు.

సీనియర్ నటుడు మురళీమొహన్ మాట్లాడుతూ జయసుధ అదివరకు చేసిన సినిమాలు ఒక ఎత్తయితే, ‘జ్యోతి’ సినిమా మరో ఎత్తు. ఆ సినిమాతో ఆమె నటిగా విపరీతమైన పేరు తెచ్చుకుంది. ఇద్దరం చాలా సినిమాల్లో కలిసి నటించాం. తను స్నేహానికి చాలా విలువిచ్చే నటి. సుబ్బరామిరెడ్డి ఆమెకు ‘అభినయ మయూరి’ అనే అవార్డుతో సత్కరించనుండటం ఆనందంగా ఉంది. ఏదో ఒకరోజు నాకు కూడా ఆయన ఏదో ఒక అవార్డును ఇస్తారని ఆశిస్తున్నా. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా అవార్డుల్ని పట్టించుకోవట్లేదు. నంది అవార్డు వచ్చిందంటే గొప్పగా చెప్పు కుంటారు. దయచేసి ఇప్పటి ప్రభుత్వం ఆ అవార్డుల్ని ఇవ్వాలని కోరుతున్నా. నాలుగేళ్ల నుంచీ ఆ అవార్డులు పెండింగులో ఉన్నాయి అని చెప్పారు.

ఒకప్పటి అందాల నటి జమున మాట్లాడుతూ జయసుధ ‘పండంటి కాపురం’లో నా కూతురిగా నటించింది. చాలా చక్కని నటి. ఆమెకు సుబ్బరామిరెడ్డి అవార్డు ప్రకటించడం ఆనందంగా ఉంది.

ఆమె మాతో సమానమైన మహానటి అని చెప్పొచ్చు. గొప్ప గొప్ప పాత్రలు చేసింది. కళల పట్ల, సినీ రంగం పట్ల సుబ్బరామిరెడ్డికున్న అభిమానం చాలా గొప్పది. విశాఖపట్నంలో ఆయన చేసే సేవా కార్యక్రమాలు అపూర్వం అన్నారు.

# అనంతగిరి పూర్వపు విద్యార్ధులకు సన్మాన కార్యక్రమం



అనంతగిరి : మండల కేంద్రంలో బాలికల 1 పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు మంగళవారంనాడు జరిగిన ఈ కార్యక్రమంలో 1985 - 86 వ సంవత్సరంలో అనంతగిరి హైస్కూల్లో విద్యనభ్యసించిన వారు అప్పటిలో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అప్పటి గురువులుగా భావిస్తున్నా బూడి తిరుపతి రావు,. ఆర్.మారుతీ పట్నాయక్,. పి, శేషగిరిరావు, సి, కోటేశ్వర రావు, పి.వెంకటరమణ, రంధి జగ్గారావులకు సన్మానము నిర్వహించారు ఈనెల 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు అప్పటిలో క్రమ శిక్షణతో విద్యార్ధులను నడిపించాలని ఉద్దేశ్యంతో అనేక విధాలుగా బాధలు పెట్టినప్పటికీ అవన్నీ మర్చిపోయి మాకు సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని ఉపాధ్యా యులు కొని యాడారు. ఈ విధంగా చేయడం ఈ విద్యార్థులు తోనే మొదటిసారి అని అన్నారు. అప్పటిలో మీరు ఏ విధంగా క్రమ శిక్షణతో నడుచుకున్నారు.

అదేవిధంగా గా మీ పిల్లలను నడిపించాలని వారికి సూచించారు అలాగే విద్యార్థులు మాట్లా డుతూ మాకు అప్పట్లోక్రమశిక్షణ నేర్పించబడి ఇప్పుడు ఉన్నతమైన ఉద్యోగాలలో ఉన్నామని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

అనంతరం ఈ కార్యక్రమమునకు ఆతిథ్యం ఇచ్చిన హైస్కూల్ ప్రధానో పాధ్యాయు రాలు మల్లేశ్వరి కి సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అయిన నందయ్య ,రమణ, జోగులు, అప్పల రాజు, అనిత, రమణమ్మ, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో హెల్త్ ఎమెర్జెన్సీ ప్రకటించాలి

**- గిరి శిఖర గిరిజనలకు వైద్య సదుపాయం అందించాలి**

**- ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మి అప్పలరాజుదొర డిమాండ్**



విజయనగరం(పార్వతిపురం): గిరిజన సమాక్య రాష్ట్ర ఉపాద్యక్షులు తుమ్మి అప్పలరాజు దొర ఆవేదన వ్యక్తం చేషారు. మంగళవారం ఆయన విజయభాను ప్రతినిధితో మాట్టాడుతూ... జిల్లాలో9గిరిజన మండలాల్లో గిరిజనులకు వైద్యం అందక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. గిరిజనశిఖర ప్రాంతాల్లో సీజనల్ జ్వరాలు, రక్త హీనతతోపలు తెలియని జబ్బులతో బాధపడు తున్నారన్నారు. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో డోలీ లే పెద్ద దిక్కుగా ఉంటుందన్నారు,ఈరోజూ సాలూరు మండలంలో ఉరుకు అనే గిరిజన ప్రాంతశీ నుండి కొండతామర పరమ్మ అనే మహిళ విషజ్వరముతో బాధ పడితే ఉరుకు గ్రామమునుశీడి దుగ్గేరు వరకు సుమారు8కిలోమీటర్ల డోలీ మీదనే తీసుకొచ్చి పార్వతీపురం ఏరియా ఆసుపత్రి లో వైద్యం జరుగు తుందన్నారు. అలాగే ఈరోజు అదే మండలము నుండి అదే పంఛాయతీ నుండి సెరివాడ గ్రామమునుశీడి చోడిపల్లి తెమే ను విజయనగరం మహారాజా ఆసుపత్రికి కూడా( డోలపైనే దుగ్గేరు వరకుసుమరు8కిలోమీటర్ లు)తీసుకురావడం జరిగిం దన్నారు. ఈరోజు తుమ్ము అప్పలరాజు దొర మహారాజ ఆసుపత్రి లో తెమే అను రోగిని పరామర్శించారు,ఈసందర్బుముగా దొర మాట్లా డుతూ గిరిజన శిఖర గ్రామాల్లో అత్యవసర వైద్యము అందించాలని, గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు, గత నాలుగు రోజులుగా మక్కువ మండలం పనసభద్ర పంచాయతీలో గల 12గిరిజన గ్రామాలు, సాలూరు మండలము కుడమ పంచాయతీలో14 గ్రామాల్లో గిరిజన శిఖర గ్రామాల్లో పర్యటించడం జరిగింది,గిరిజనుల స్రసమస్యలను దగ్గరా చూడటం జరిగింది, ఈ విషయాలను సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది, ప్ర భుత్వశీ వెంటనే స్పందించి హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్యం అందంచాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా దివంగత నేత వైయస్.రాజశేఖర్ రెడ్డి పదవ వర్ధంతి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక మెయిన్ రోడ్ నందు దివంగత నేత అపర భగీరథులు డాక్టర్ వైయస్.రాజశేఖర్రెడ్డి పదో వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా మహా నేత వైయస్.రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి,జోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాకినాడ పార్ల మెంటరీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ శెట్టిబత్తుల. కుమార్ రాజా మాట్లాడుతూ దివంగత నేత వైయస్. రాజశేఖర్ రెడ్డి 9 సంవత్సరాల పాలనలో ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ,1 04,108 పథకాలు ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడ్డాయన్న దాని గురించి ఈ సందర్భంగా గుర్తుచేసారు.

అదే విధంగా ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి అదే విధమైన పాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైయస్ఆర్ పార్టీ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు,పార్టీ ఉపాధ్యక్షుడు తాడి. సత్యనారాయణ,కొండపల్లి అప్పారావు,జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ బొబ్బరాడ. సత్యవర ప్రసాద్,దడాల. సతీష్,బొబ్బిలి. వెంకన్న బాబు,కొల్లు.చిన్న,ఆశిన.శ్రీను, బండారు. అర్జునరావు, పలివెల.కొండలరావు,అల్లాడ. సూరిబాబు,యాళ్ల. భాస్కరరావు, తాటిపాక.క ృష్ణ, కాంద్రకోట.రాజు,ఆర్లి. సూరిబాబు, అయినవిల్లి. నానిబాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురష్కరించుకొని స్దానిక శాంతివర్దన వికలాంగుల పాఠశాల పిల్లలకు పండ్లు,బిస్కెట్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు.

## సత్యదేవుని సన్నిధిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో భాద్రపదశుద్ధ చవితిని పురస్కరించుకుని వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా అనివేటి మండపంలో వివిధ రకాల పుష్పాలు,ఫలములతో సుందరంగా అలంకరించారు.ఈ విధంగా మండపాన్ని వివిధ రకాల ఫలాలతో చూడముచ్చటగా అలంకరించడంతో భక్తులను కనువిందుచేసింది.మట్టితో చేసిన వినాయకుడ్ని అనివేటి మండపంలో ఒక ప్రక్కగా అలంకరించిన ప్రత్యేక మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో త్రినాధరావు,ఏసి రమేష్ బాబు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.పూజలు అనంతరం వినాయకుని వ్రతకథను పురోహితులు చదివి వినిపించారు.ఈ కార్య క్రమంలో ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్లు అనకాపల్లి. ప్రసాద్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



చోడవరం-చోడవరం పట్టణంలో మరో కాణిపా కంగా విరాజిల్లుతున్న స్వయం భూ విఘ్నేశ్వరస్వామి ఆల యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా కార్యసిద్ధి విఘ్నేశ్వరస్వామిని దర్శించుకునేందుకు స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో పాటు పలువురు ప్రజా త్రినిధులు, స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ కార్య నిర్వహణాధికారి యస్.వి.వి.సత్యనారాయణ మూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్,, ఉత్సవ కమిటీ సభ్యులు, బాలగణపతి సేవా సంఘం వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించారు. కాగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం విభూధి అలంకరణలో స్వామివారు దర్శనమిచ్చారు. అంభేరుపురంలో భారీ అన్నదానం:-గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని అంభేరుపురం గ్రామంలో ముత్యమాంబ అమ్మవారి ఆలయం వద్ద వేగి వారి ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ వేగి శ్రీనివాసరావు, వేగి ముత్యాలనాయుడు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సచివాలయం పరీక్షల కోసం చంటిపిల్లలతో అష్టకష్టాలు...



అరకులోయ: గ్రామ సచివాలయం పరీక్షలుకై మండలంలో గల ఆయా గ్రామాల చంటిపిల్లల తల్లులు,గర్భిణిలు విశాఖ ఏజెన్సీ ఆయా మండల వాసులు అరకు రైల్వే స్టేషన్ లో పాసింజరు కోసం గంటలు తరబడి నిరీక్షిస్తూ పాసింజరు ఎప్పుడు వస్తోందో అని గిరిజన యువతి, యువకులకు పడిగాపులు కాస్తూ కాస్తూ అలసి పోవడంతో 3.30 గం.లకు రావలసిన విశాఖపట్నం,కిరండోల్ పాసింజరు సాంయం కాలం 6.15 ని.లకు చాల ఆలస్యముగా రావడంతో చంటిపిల్లల తల్లులు,గర్భిణిలు చాల నరకయాతన పడుతూ కూర్చోవాటానికి సీట్లు దొరక్క అష్టకష్టాలు పడి పాసింజరు ఎక్కి వెళ్ళి విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో ఏ సమయానికి చేరుకున్నారోనని ఆయా పరీక్షలు చంటిపిల్లల,గర్భిణిల, యువతి, యువకుల కుటుంబాలు ఆవేదనలో,ఆలోచనలో ఉండిపోయారు.పరీక్షలు కోసం ఇంత అవస్థలు పడి మన్యం ప్రాంతం నుండి చదువుకున్న నిరుద్యోగ గిరిజనులు మైదాన ప్రాంతానికి వెళ్ళటం చాల బాధాకరమైన విషయమని గిరిజన ప్రాంతంలో చెందిన వారికీ పూర్తిగా గిరిజన ప్రాంతంలోనే, మైదాన ప్రాంతంలో చెందిన వారికీ పూర్తిగా ఆయా సంబందిత ప్రాంతంలోనే పరీక్షలు నిర్వహించివుంటే బాగుండేదని వాల్ల కుటుంబాలు చెపుతూ బాధ పడుతున్నారు.

ఈ గ్రామ సచి వాలయం ఉద్యోగాలు ఎవరికి వస్తాయి ఎవారికి రాదో తెలియదు కాని గిరిజన నిరుద్యోగులకు కష్టాలు తప్పడం లేదని వాల్ల కుటుంబాలు ఆవేదన చెందుతున్నారు.

## విద్యార్ధి మృతికి కారణమైన ఉపాధ్యాయురాలిని కఠినంగా శిక్షించాలి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు వాంతులు నాగేశ్వరరావు**




విద్యార్ధి మృతికి నిరసనగాదర్నా చేస్తున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్



విద్యార్ధి మృతదేహంతో తల్లిదండ్రులు

అనంతగిరి : విశాఖ జిల్లా పాడేరు మండలం సుంద్రుపుట్టు మండలపరిసత్ ప్రాథమిక పాఠశాలలో 2వతరగతి చదువు కొనే విద్యార్థి సాకేరు. మోహనకృష్ణ ను దారుణంగా చిదక బాధిన వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరములో కివెళితే విద్యార్థి తండ్రి సాకేటి రామూర్తి ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం తండ్రి గ్రామ సచి వాలయం పరీక్ష రాసేందుకు విశాఖపట్నం వెళ్లినప్పుడు ఇంట్లో విద్యార్థి నోటి నుండి రక్తం కారడం తల్లి గమనించి తండ్రికి సమా చారం ఇవ్వగా గాబరాపడి రాత్రి స్వగ్రామం చేరుకుని ఆదివారంనాడు రాత్రి 8గంటల ప్రాంతాల్లో అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు వైద్యులు చికిత్స అందిస్తున్న తరుణంలో విద్యార్థి పరిస్తితి విషమించడంతో వైద్యులు సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖ %ఎస్ప్రత్ర% కు తరలించగా మ ృతిచెందాడు ఈ దారుణానికి కారణ మైన ఉపాద్యాయురాలును విదులనుండి పూర్తిగా తొలగించి ఆమెపై హత్య కేసు నమోదు చేయాలని విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ విశాఖజిల్లా అధ్యక్షులు వంతల నాగేశ్వరరావు ధర్నా చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు. శోభ జమ, విజయకుమారి. నాగరాజు. మొస్య ప్రేమ కుమార్. మల్లమ్మ. మంజుల మొదల గువారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే



అనకాపల్లి : అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనకాపల్లి ఎంపీ కాండ్రేగుల సత్యవతి, ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ మంగళవారం ఆసుపత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ తనిఖీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్య వైఖరి వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అన్ని సౌకర్యాలతో కూడిన కార్పోరేట్ ఆసుపత్రి తరహాలో ఎన్టీఆర్ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. అయితే రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. సుమారు 15 మండలాల రోగులు వారి బాగోగులు కోసం ఈ ఆసుపత్రికి వస్తుంటారని వారిని నిర్లక్ష్య పరుస్తూ విశాఖపట్నంలో ఉన్న కింగ్ చార్జ్ ఆసుపత్రికి తరలించడం సమంజసం కాదన్నారు. పూర్తి స్దాయిలో డాక్టర్లు వైద్య సేవలు అందించేందుకు సహకరించాలన్నారు. ఎన్టీఆర్ ఆసుపత్రిలో మరో వంద పడకలు అదనంగా నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులలో పూర్తి స్దాయిలో ఆరోగ్యంతో వెళ్లామనే భరోసా డాక్టర్లు కల్పించాలన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్దానిక ఇండస్ట్రీస్ తో సమన్వయంతో ప్రత్యేకంగా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి నిధులు సమకూర్చే ఏర్పాటు చేస్తామన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అత్యవసర సమయంలో రోగులను కేజీ హెచ్ కు తరలించేందుకు తగినంత మంది సిబ్బందిని అంబులెన్స్‌ను సిద్దంగా ఉంచాలన్నారు. రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా ప్రేమా, అప్యాయలతో డాక్టర్లు సిబ్బంది వ్యవహరించాలన్నారు. వైద్యో నారాయణ అని ఆసుపత్రికి వచ్చిన రోగులు సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ఇంటికి వెళ్లాలని, అప్పుడే డాక్టర్ వృత్తికి న్యాయం చేసిన వారవుతారని తద్వారా డాక్టర్లను దేవుళ్లుగా రోగులు భావిస్తారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మళ్ల బుల్లిబాబు, పట్టణ వైసీపీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, పలక రవి, పలక రాము, కోన గణేష్ గైపూరి రాజు, గంటా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హరీష్ జన్మదిన వేడుకులు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ దుర్గమాంబ ఫ్రెండ్స్ యూత్ మరియు నూకాంభిక యూత్ వారు ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితుల భాసట కమిటీ కన్వీనర్ పయిల హరీష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా హరేష్ కేక్ కట్ చేసి తినిపిం చారు. అనంతరము యూత్ సభ్యులు హరేష్ కు జన్మదినశుభాకాంక్షలు తెలియజేసారు.ఈ వేడుకలో గ్రామ పెద్దలు పయిల పోతు నాయుడు మరియు యూత్ సభ్యులు బండారు నీలబాబు ,చిరికి క్రిష్ణారావు, చిరికి నరేష్, కిరణ్,ఎర్నాయుడు, దేముడు బాబు, రఘూ, అశోక్, చిన్నా, సంతోష్, అప్పారావు, శ్రీనురవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ విద్యా బాల గణపతి నవరాత్రి మహోత్సవాలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక వెలంపేట కోనేరు వెనుక విద్యా బాల గణపతి యునజన సంఘం బాలలు వినాయక చవితి సందర్భంగా శ్రీశ్రీశ్రీ విద్యా బాల గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మహేష్, హేమంత్, పవంత్,శ్రీను, సత్యనారాయణ, పండు,రాజు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి 10వవర్ధంతి సందర్భంగా విఎంఆర్‌డిఏ ఛైర్మన్ మరియు దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త ద్రోణంరాజు శ్రీనివాస్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పిల్లలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గౌరీ శంకర్ మాట్లాడుతూ 26వవార్డులో వైఎస్సార్ ఆశయ సాధనకు మేమందరం కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాస్, హేమలత, జహీంగీర్, రమణమ్మ, సిహెచ్.అప్పా రావు తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి హరికృష్ణ 63వ జయంతి వేడుకలు




భీమునిపట్నం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, , మాజీ రాజ్యసభ సభ్యులు, నందమూరి హరికృష్ణ 63వ జయంతి వేడుకలు స్థానిక భీమునిపట్నం టిడిపి కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు చురకల రమణ, కొండ్రు కృష్ణ, డొకర సన్యాసప్పడు చేతులమీదుగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పార్టీ బలోపేతం కొరకు ఊరూరా రథయాత్రపై తిరిగి ప్రచారం చేసేటప్పుడు అన్నగారి వెంటే ఉండి పార్టీ ప్రతిష్టకు ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా రాజ్యసభ సభ్యునిగా విశిష్ఠమైన ప్రజాసేవ చేసి ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు గాని, నందమూరి అభిమానులకు గాని ఏదైనా కష్టం వచ్చినా తనకష్టంగా భావించి పరిష్కారం అయ్యేవరకు నిద్రపోయేవారు కాదని అందుకే ప్రతీ ఒక్కరు గుండెల్లో సముచిత స్థానం సంపాదించారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, రాజగిరి రమణ, పేరుపల్లి రాజు, రాంబాబు, దాసరి వేణుగోపాల్, కందుల సుందర రావు, సత్తరపు శివ , యానాపు శ్రీను, నొల్లి చిన్న రమణ పాల్గొన్నారు.

# ఘనంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ



భీమునిపట్నం: వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 10 వ వర్ధంతి సందర్భంగా , రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తగరపువలసలో రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేసారు. విగ్రహధాత కీర్తిశేషులు చిల్లా. ధర్మారెడ్డి సతీమణి మంగమ్మను మంత్రి అభినం దించారు. అనంత రం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వై. ఎస్ .రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు, మహిళలకు అదేవిదంగా బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసారని. అందుకే ఆయన ప్రతి ఒక్కరి మనసులో ముద్ర ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ఆయన ఆశయాలను అనుగుణంగా తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలన చేస్తున్నారని మంత్రి తెలిపారు. అలాంటి మహోన్నత మైన వ్యక్తి పేరు తో పెట్టిన వై. ఎస్.ఆర్ పార్టీ లో నేను పనిచేస్తునందుకు చాల గర్వంగా ఉందని అన్నారు. సభా కార్యక్రమంలో వృద్ధ మహిళలకు, పురుషులకు వస్త్ర దానం ఏర్పటు చేసిన జీరు వెంకట రెడ్డి , జగ్గుపల్లి ప్రసాద్, అక్కరమాని మంగరాజు, చిల్ల శేఖర్ రెడ్డి, అక్కరమాని చినబాబు లను మంత్రి అభినందించారు. అలాగే భీమిలి చిన్నబజార్ సెంటర్ లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దాట్ల పెదబాబు , చెల్లూరి పైడప్పడు, చిల్ల భాస్కర్ రెడ్డి, బంక సత్యం, అక్కరమాని రాము నాయుడు, కంటుబక్త రాంబాబు, జి.వి రమణ, భాగం గోపాల రావు, చిల్ల.కరుణాకర్ రెడ్డి,మరుపల్లి రాము, అల్లిపిల్లి.నర్సింగరావు, వాసుపల్లి. కొండబాబు,ఆర్. ప్రభాకర్ నాయుడు, బింగి హరి కిరణ్ రెడ్డి,బోని సంజీవరావు,సి.హెచ్ గౌరినాయుడు, కె.నాగేంద్ర, అప్పికొండ.అప్పలనాయుడు, ప్రకాష్ ఎర్నింటి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.







# జ్యూట్ మిల్ కార్మికులకు బకాయిలు చెల్లించడానికి బజూరియాతో ఒప్పందం



భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులకు సెప్టెంబర్ 16, 17 తేదీలలో బోనస్ బకాయి మొత్తం కోటి రూపాయలు చెల్లించడానికి జ్యూట్ మిల్స్ యజమాని బజూరియా అంగీకరించారని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. భీమిలి లోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో చిట్టివలస జ్యూట్ మిల్స్ యజమాని బజూరియా, గుర్తింపు పొందిన నాలుగు కార్మిక సంఘాల ప్రతినిధులతో ఆయన చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 16 మరియు 17 వ తేదీలలో బోనస్ బకాయి మొత్తం కోటి రూపాయలు చెల్లించడానికి బజూరియా అంగీకరించారు. సెప్టెంబర్ 3 వ తేదీన నోటీస్ జారీ చేసి, 4 వ తేదీన చిట్టివలస లో కాంప్ ఆఫీస్ ప్రారంభించి ప్రక్రియ మొదలుపెడతారని అ చెప్పారు. ఇది పూర్తయిన తరువాత వీలైనంత త్వరలో మిగిలిన బకాయిలు కూడా చెల్లించడానికి జ్యూట్ మిల్స్ యాజమాన్యం అంగీకరించిందని మంత్రి అన్నారు. కార్మికులకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జ్యూట్ మిల్స్ యజమాని బజూరియా, ఐ ఎన్ టి యు అద్యక్షులు కె వరహాలు రాజు,జీరు.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా సిరపురపు జన్మదినం



పరవాడ: మండలకేంద్రమైన పరవాడ వైసిపి కార్యలయంలో సోమవారము మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు జన్మదిన వేడుకులు అంగరంఘవైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హజరైన పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సమక్షంలో కేక్ కట్ చేసారు. అనంతరము జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైసిపిరాష్ట సిఇసీ సభ్యులు పైలశ్రీనువాసురావు, జిల్లావైసిపి ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు తథితర్లు పుష్పగుచ్ఛము ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఈకార్యక్రమంలో బండారు రామారావు,బొడ్డపు చిన్నారావు, పైలటివి అప్పారావు, వెన్నెల సన్యాశిరావు, కావలి వాసు, యమ్ .కిరణ్ చందు, ఒమ్మిఅర్జున్, చుక్కరవికుమార్ ,పోతల అప్పలనాయుడు, పైలజూనియర్ అప్పల నాయుడు, పైలఅప్పలనాయుడు, కోనరామా రావు,గండిగోవింద, పల్లా అప్పారావు మరియు మండలములో గలవైసిపినాయకులు తథితర్లు పోల్గోన్నారు.

# వైఎస్సార్ 10వ వర్ధంతి సందర్భంగా పిల్లలకు పండ్లు పంపిణి



విశాఖపట్నం: మహానేత దివంగత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి 10వ వర్ధంతిని పురస్కరించుకొని జివిఎంసి 26వ వార్డు పరిధిలో గల ఇందిర సేవ సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వీఎంఆర్‌డిఎ చైర్మన్ మరియు దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త ద్రోణంరాజు శ్రీనివాస్ హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

అనంతరం ఆయన చేతుల మీదుగా వృద్దులకు, పిల్లలకు పళ్లు, రొట్టెలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గౌరిశంకర్ మాట్లాడుతూ 26వ వార్డు వైఎస్సార్ ఆశయ సాధనకు మేము అందరము కలిసి కృషి చేస్తున్నామని వైఎస్సార్ మరణాంతరం ఆయన పేద ప్రజలకు చేసిన సేవలను గుర్తుగా 2010 సంవత్సరంలో అప్పటి మాజీ 26వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ నగర వైఎస్సార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన వెల్లూరి భాస్కరరావు ఆయన సొంత నిధులచే విగ్రహ ప్రతిష్ట చేసినప్పటి నుండి 26వ వార్డులో ఎన్నో సేవా కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా నేటి వరకు కూడా ఆయన ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నేడు జగన్ అన్న హయంలో తిరిగి రాజన్న రాజ్యము వచ్చింది కనుక మేము అంతా వైఎస్సార్ ఆశయ సాధనకు మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాస్, తలేటి హేమలత, జహంగీర్, ఎన్. రమేష్ రెడ్డి, రూప, ఎన్ శ్రీను, త్రినాధ్, రవణమ్మ, చిన్న, సిహెచ్. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్ ప్రభుత్వ జానియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా:డా.కృష్ణారావు



కాకినాడ: కాకినాడ పిఆర్ ప్రభుత్వ జానియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా.జిఎస్. ఆర్.కృష్ణారావు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జ్యోతుల రాంబాబు నుండి బాధ్యతలు తీసుకున్నారు. కృష్ణారావు మారేడుమిల్లి ప్రభుత్వ జానియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, విజయవాడ ఇంటర్మీడియట్ విద్యామండలిలో పనిచేసారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణారావును కళాశాల అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థుల ప్రగతికి,శిథిలావస్థలో ఉన్న కళాశాల నూతన భవననిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.కళాశాలకు మంచి పేరుందని దానికి మరింత ఖ్యాతి పెంచేందుకు సమిష్టి కృషి చేస్తామన్నారు. ఈసమావేశంలో అధ్యాపకులు జి.రాంబాబు,కెవివి. సత్య నారాయణ,కెవి.రామారావు,కళాశాల కార్యాలయ ఇన్‌చార్జి నక్కా రాజశేఖర్,డి. విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

# ఘనంగా అన్నసంతర్పణ



భీమునిపట్నం: స్థానిక జీరు పేట లో భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, వినాయక చవితి సందర్భంగా వినాయక పూజ చేసి భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భీమిలి పట్టణ నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి .ఎస్ కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, అల్లిపల్లి నర్సింగరావు,జి.వి.రమణ,కదిరి యల్లజి, వాసుపల్లి కొండబాబు, బింగి హరి కిరణ్ రెడ్డి, చిల్ల శేఖర్ రెడ్డి, గుడివాడ అప్పలరాజు, పందిరి విజయ్, జీరు సుజాత, చిప్పాడ వెంకటేష్, కుంచపు శివరామ కృష్ణ,ఆర్. ప్రభాకర్ నాయుడు,కొయ్య రామకృష్ణ రెడ్డి,చిల్ల వంశీ రెడ్డి,వెంపాడ రమణ రెడ్డి, జీరి వేణుగోపాల్ రెడ్డి, జి. ఈశ్వర్ రావు,వెంకటరావు, చింతగుంట శివ,టాగూర్,ఎస్.నాగిరెడ్డి ,చిల్ల సూరిబాబు, సరగడ శివారెడ్డి, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# పౌష్టికాహార వారోత్సవాలు ప్రారంభం



నర్సీపట్నం: నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టులో గల నర్సీపట్నం సెక్టార్‌లో మంగళవారం పౌష్టికాహార మాసోత్స వాలు ప్రారంభించారు.

నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాల గల ఆహారాన్ని తయారు చేసుకోవడం గురించి తల్లులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎ.విజయలక్ష్మి, అంగన్వాడీలు, తల్లులు పాల్గొన్నారు.

# నాయుడుపాలెంలో ఘనంగా వైయస్ఆర్ వర్దంతి



పరవాడ:పరవాడమండలము నాయుడు పాలెంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా జరిగింది. ముందుగా వైయస్ అర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరము పండ్లు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో స్థానికవైసిపి నాయకులు ,గ్రామ వాలెంటర్లీ తథితర్లు పోల్గోన్నారు.

## మాజీ కౌన్సిలర్ ఒమ్మిగోవింద్ రోడ్డు ప్రమాదంలో మృతి

యలమంచిలి, మాజీ కౌన్సిలర్ ఒమ్మి గోవింద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు వివాలోకి వెలితే సోమవారం రాత్రి 10 గంటల అత్తవారిగ్రామమైన పాటిపల్లి పంచాయతీ నారా నాయుడుపాలెంలో ఉన్న తన భార్య, పిల్లలను తీసుకొని వద్దామని బైక్‌పై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది కుటుంబ సభ్యులు తెలిపారు. గోవింద్‌ని వాల్వోబస్సు ఢీకొని 200 మీటర్లు ఈడ్చుకొనిపోవడంతో మృతదేహం నుజ్జునుజ్జు అయింది. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి ఈ విషయం తెలిసిన స్థానిక ఎంపీ డాక్టర్ బి.సత్యవతి, అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, యలమంచిలి మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి గోవింద్ పార్థివ దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులు ఓదార్చారు. గోవింద్ మున్సిపల్ ఎన్నికలలో మొట్టమొదటిగా 22వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన వార్డు అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల మంచి వ్యక్తిగా గుర్తింపుపొందారని ఛైర్‌పర్సన్ రమాకుమారి కంటతడి పెట్టారు. గోవింద్‌కు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గోవిందు మరణవార్తతో కుటుంబ సభ్యులను, గ్రామస్తులను విషాదభాయలు అలుముకున్నాయి. అంతిమ యాత్రనిర్వహించేందుకు తన స్వగ్రామమైన గొల్లలపాలెం మృతదేహాన్ని తరలించారు. ఈయన మరణ వార్త విన్న గ్రామస్తులు, మాజీ కౌన్సిలర్, వైఎస్సార్సీపీ నాయకులు అధిక సంఖ్యలో గోవింద్ ఇంటి వద్దకు చేరి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## 5, 6తేదీల్లో దివ్యాంగులకు కృత్రిమ అవయవాల సరపరా శిబిరం

నర్సీపట్నం: ఈ నెల 5, 6 తేదీల్లో భగవాన్ మహావీర్ సహాయత సమితి వారు విశాఖపట్నం యుంవిపి కాలనీలోని టిటిడి కళ్యాణ మండపంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు సరఫరా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నర్సీపట్నం ఎంపిడిఒ జయమాధవి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అవసరమైన దివ్యాంగులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరం సర్టిఫికేట్, వికలాంగత్వం కనబడేటట్లు మూడు ఫొటోలు తీసుకొని వెళ్లాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఊసరవెల్లి రాజకీయాలు చేసే గంటాకు

# మంత్రి అవంతిని విమర్శించే హక్కు లేదు

**ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త -కె కె రాజు**



విశాఖ సిటీ : ప్రతీ ఎన్నికల్లో నియోజకవర్గాన్ని మారుస్తూ.. ఊసరవెల్లి రాజకీయాలు చేస్తూ, గెలిపించిన ప్రజలకు అందుబాటులో లేకుండా తిరుగుతున్న గంటా శ్రీనివాసరావుకు ప్రభుత్వాన్నీ, మంత్రులను విమర్శించే హక్కు లేదని ఉత్తర నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కె కె రాజు విమర్శించారు. మంగళవారం సీతమ్మదారలో గల ఉత్తర నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఉపాధి లేక యువత తప్పుదోవ పడుతున్న తరుణంలో ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అనేక నోటిఫికేషన్స్ విడుదల చేయడంతో ప్రతీ ఒక్కరికి ఈ ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడిందని అన్నారు.

అలాగే జిల్లాలో మంత్రిగా బాధ్యత లు తీసుకున్న నాటి నుండి నేటి వరకు అన్ని నియోజకవర్గాల్లో కలియ తిరుగుతూ ప్రజలు అభిమానాన్ని చూరగొంటున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావుని విమర్శించే హక్కు గంటా శ్రీనివాసరావుకు లేదని అన్నారు .

ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి ఏ వార్డులో పర్యటన చేసి వారి సమస్యలు తెలుసుకున్న సందర్భం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కుంచమాంబ యూత్ కమిటి సేవలు అభినందనీయం



మాధవధార: వినాయక చవితి మహెత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ కుంచమాంబ యూత్ కమిటి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని స్పెషల్ బ్రాంచ్ ఎసిపి కింజరాపు ప్రభాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ ఏర్పాటు చేసిన మండపంలో వినాయక విగ్రహన్ని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంచమాంబ యూత్ కమిటీ గత 35 యేళ్ళుగా వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఎంతో అనందంగా ఉందని అన్నారు. వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా 500 మందికి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర యువత ఉపాధ్యక్షుడు సనపల వర ప్రసాద్, శ్రీ కుంచుమాంబ యూత్ కమిటీ అధ్యక్షులు పప్పల వరహానరసింహం, పప్పల శ్రీహరి, గోవింద, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# డా. వై.ఎస్.ఆర్ చిరస్మరణీయుడు

- ఉచిత విద్యుత్తును ప్రవేశపెట్టిన తొలి సీఎం
- ఆరోగ్యశ్రీ ద్వారా పేదల దేవుడయ్యాడు
- జలయజ్ఞం ద్వారా రైతుబాంధవుడయ్యాడు
- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు



సిరిపురం: పేదల గుండె చప్పుడు తెలిసిన వ్యక్తి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి యని, అందుకే ఆయన మరణించినా వారి గుండెల్లో చిర స్మరణీయుడుగా నిలిచిపోయారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సర్గీయ డా..వై.ఎస్.రాజశేఖర రెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా సోమవారం వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్‌లో 18 అడుగుల వై.ఎస్.ఆర్ విగ్రహాన్ని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు, విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు, శాసనసభ్యులతో కలసి ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ డా. వై.ఎస్.ఆర్. పాదయాత్ర ద్వారా ప్రజలకు బాగా దగ్గర కావడమే కాక జనరంజకమైన పాలన అందించిన వ్యక్తిగా జనంలో గుర్తుండిపోయారని అన్నారు. ఉచిత విద్యుత్ ను తొలిసారిగా ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రిగా, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యాన్ని అందించి అభివృద్ధి అంటే ఇది అని నిరూపించిన వ్యక్తని అన్నారు. రాజశేఖర రెడ్డి గారికి రైతులంటే మక్కువని , జలయజ్ఞం ద్వారా రైతులకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

ఒక ముఖ్యమంత్రి మరణంతో ఎన్నో గుండెలు ఆగిపోయినాయని, అంతటి ప్రజాభిమానిని గతంలో ఎన్నడూ చూడలేదని వారి అడుగు జాడల్లోనే నడిచి వారి తనయుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. సున్నిత మనస్కుడు అయినందున జగన్ మోహన్ రెడ్డిని కూడా ప్రజలు ఆదరించి దీవించారని, నాన్న ఒక అడుగు వేస్తే నేను 10 అడుగులు వేస్తానని ముందుకు సాగుతున్నారని కొనియాడారు.

సభాధ్యక్షత వహించిన విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు మాట్లాడుతూ స్వపక్షం లోనే ప్రతిపక్షంగా వ్యవహరించి, అధిష్టానాన్నే ఎదిరించి సంక్షేమ పథకాల అమలులో చిత్తశుద్ధిని చూపారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే నడుస్తూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది తగదని అన్నారు. ప్రజల్ని ప్రభావితం చేసే వ్యక్తి జగన్ కనుక అతనిని నిలువరించాలనే కుట్ర పన్నుతున్నారని, ముఖ్యమంత్రికి మనమంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. డా..వై.ఎస్.ఆర్. విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియసేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఏం.వి.వి. సత్యనారాయణ, చోడవరం, పాయకరావు పేట, పెందుర్తి, గాజువాక శాసన సభ్యులు ధర్మశ్రీ , గొల్ల బాబూ రావు, అదీప్ రాజు, తిప్పల నాగిరెడ్డి తదితరులు దివంగత రాజశేఖర రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు, సంయుక్త కలెక్టర్ లోతేటి శివశంకర్, నగర వై.సి.పి ఇన్ చార్జ్ వంశీ కృష్ణ శ్రీనివాస్, నియోజక వర్గాల ఇన్చార్జ్ లు, వై.సి.పి కార్యకర్తలు, అధికారులు హాజరైనారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అరకు ఎంపీ గొడ్డేటి మాధవి
- పాడేరు శాసనసభ్యురాలు కె.భాగ్యలక్ష్మి




కొయ్యూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు పేదల గుండెల్లో నిలిచిపోయాయని, ఈ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ చేరేలా అధికారులు, నాయకులు కృషి చేయాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు శాసనసభ్యురాలు కొట్టిగిళ్ళి భాగ్యలక్ష్మిలు అన్నారు. మంగళవారం ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొట్ట మొదటగా మండలంలో పర్యటించారు. ముందుగా వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.కె.రహమాన్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు అందరూ దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. మండల అధికారులు ఆయా శాఖల నివేదికలు, వివరాలు ఎంపీ, ఎమ్మెల్యేకు నివేదించారు. మండలంలో జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ గొడ్డేటి మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం లో వున్న 5 సం॥రాలలో అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. నియోజక వర్గంలో కొంతమంది ఎంపీ వర్గం వేరు, ఎమ్మెల్యే వర్గం వేరు అని అపోహలు సృష్టిస్తున్నారని, మాది అంతా ఒకటే వర్గం వైఎస్సార్ వర్గం అని అన్నారు.

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అవి నెరవేర్చాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి పెద్ద బాధ్యత చేపట్టారని, ఆ బాధ్యత నెరవేరాలంటే మండల స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం గుడ్లపల్లిలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని నేతలు ఆవిష్కరించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిసిసి డిఎం పార్వతమ్మ, తహశీల్దార్ నైటింగేల్, ఏటీలు శ్రీనివాసరావు, సీడీపీఓ గౌతమి, పలు శాఖల ఏఈలు, జెఈలు మరియు వైఎస్సార్ పార్టీ నేతలు బడుగు రమేష్, గాడి సత్యనారాయణ, ఆర్ఎసిఎస్ అధ్యక్షులు అప్పన్న గజ్జయదొర, రమణ, హుస్సేన్ ఇతర నాయకులు పాల్గొన్నారు. సిఐ వెంకట రమణ, కొయ్యూరు ఎస్ఐలు రెడ్డి అసిరితాత, సన్నిబాబులు ఎమ్మెల్యే, ఎంపీలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మేయర్ ఎన్నికల్లో వైకాపా జెండా ఎగరేయాలి

**నగర వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్**



విశాఖ సిటీః రానున్న జి.వి.ఎం.సి ఎన్నికల్లో మేయర్ పీఠంపై వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి నగర వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు సి.హెచ్.వంశీ కృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నగర పార్టీ కార్యాలయంలో నగర వైఎస్ఆర్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రానున్న జీవీఎంసి ఎన్నికల్లో అందరూ కలిసి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెందుర్తి అసెంబ్లీకి చెందిన వార్డు, పార్టీ అధ్యక్షులు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసన సభ్యులు అన్నం రెడ్డి అదిప్ రాజ్, పార్టీ ముఖ్య నాయుకులు ముమ్మన దేవుడు , వార్డు పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, బొట్ట సన్యాసి రావు , పూర్ణానంద శర్మ , దాడి నూక రాజు, దాసరి రాజు , ముమ్మన వెంకట రావు , ఎల్.బి నాయుడు ముఖ్య నాయుకులు చిన్ని , నాగేశ్వర్ రావు , అంజి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.




## టీ-20లకు మిథాలీ గుడ్ బై ! 2021 ప్రపంచకప్‌పై దృష్టి



న్యూఢిల్లీ : భారత మహిళా జట్టు సీనియర్ క్రికెటర్ మిథాలీ రాజ్ టీ-20 ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పింది. భారత టీ-20 జట్టుకు తొలి కెప్టెన్‌గా 2006లో బాధ్యతలు స్వీకరించిన మిథాలీ ఇప్పటివరకు 89 మ్యాచ్‌లు ఆడింది.

మొత్తం 2364 పరుగులు చేసి టీ-20ల్లో అత్యధిక పరుగులు చేసిన భారత క్రీడాకారిణిగా నిలిచింది. అలాగే 2012, 14, 16 ప్రపంచకప్‌ల్లో జట్టుకు నాయకత్వం వహించింది. '2006 నుంచి భారత్ తరఫున టీ-20లు ఆడుతున్నాను. ఇప్పుడు టీ-20లకు రిటైర్మెంట్ ప్రకటించి 2021లో జరుగనున్న వన్డే ప్రపంచకప్‌పై దృష్టి సారించాలనుకుంటున్నాను. ఇప్పటివరకు నాకు అండగా నిలిచిన బీసీసీఐకు ధన్యవాదాలు' అని మిథాలీ పేర్కొంది.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com